ఈనాడు
రాజన్న సిరిసిల్ల

మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు

నూతన సంవత్సర సందడి 3లో

ఆరోగ్య 'ఫలం' ప్రాప్తిరస్తు 8,9లో

రాజన్న చెంత భక్తుల రద్దీ



ఆలయంలో భక్తులు

వేములవాడ, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. నూతన సంవత్సరంతోపాటు సోమవారం పర్వదినం కావడంతో భక్తులు దర్శనానికి పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి భక్తులు క్యూలైన్‌లలో వేచి ఉన్నారు. స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. భక్తుల రద్దీతో ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసి శ్రీఘ్రదర్శనం అమలు చేశారు. ధర్మ గుండంలో స్నానాలు ఆచరించిన భక్తులు స్వామివారిని దర్శించుకొని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని గండ దీపంలో నూనెపోసి గండాలు తొలగాలని పూజించారు. ఆలయంలోని శ్రీసోమేశ్వరస్వామి, బాలత్రిపుర సుందరిదేవి ఆలయాల్లో దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శ్రీభీమేశ్వర, బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది.

'కొత్త' కిక్కు... రూ.కోట్లలో ఖర్చు!



సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే

- ✷ కళకళలాడిన వ్యాపార సంస్థలు
- ✷ వేడుకల్లో మునిగితేలిన జిల్లావాసులు

కొత్త సంవత్సరం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వ్యాపార సంస్థలు కళకళలాడాయి. వేడుకల నిర్వహణకు జిల్లావాసులు రూ.కోట్లల్లో ఖర్చు చేశారు. ఆనందంలో మునిగితేలారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు జిల్లాలో మద్యం, కేకులు, మాంసాహారం, పండ్లు, పూలు, పూల బొకెలు, మిఠాయిలకు భారీగా గిరాకీ ఏర్పడింది. మద్యం దుకాణాల ముందు మద్యపాన ప్రియులు బారులు తీరారు. సోమవారం తెల్లవారే వరకు పాత సంవత్సరం సంబరాలను



జరుపుకున్నారు. డిసెంబర్ 31పేరిట జిల్లాలో రూ.కోట్లు ఖర్చు చేశారు. యువత అధికంగా మద్యం, కేకులు కొనుగోలు చేసినట్లు వ్యాపారులు పేర్కొన్నారు. కుటుంబాల ప్రజలు పండ్లు, పూలు, స్వీట్లు, మాంసాహారం, ఇతర ఆహారపదార్థాలకు ప్రాధాన్యమిచ్చారు. కొత్తగా జిల్లా ఏర్పడటంతో జిల్లా అధికారులు ఇక్కడే కొలువుదీరడంతో వారికి పూలబొకెలు ఇవ్వడానికి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు వీటిని భారీగా కొనుగోలు చేసినట్లు వ్యాపారులు వివరించారు. హోటళ్లు, బేకరీలు, స్వీట్‌హౌజ్‌లు ఆదివారం రాత్రి వరకు గిరాకీ ఉన్నాయి. రాత్రి 12గంటల వరకు కొనుగోలు చేశారు. యువత వీధుల్లో డీజేలు పెట్టి నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

మద్యం విక్రయాలతో రూ.3 కోట్ల ఆదాయం

జిల్లాలోని 22 మద్యం దుకాణాలు ఉండగా డిసెంబర్ 31న ఉదయం నుంచి రాత్రి వరకు కిటకిటలాడాయి. సంవత్సరంలో ఆఖరి రోజు కావడంతో ప్రజలు విందులు జరుపుకున్నారు. మద్యం వ్యాపారులు ఆదివారం క్షణం తీరికలేకుండా విక్రయాలు చేశారు. వివిధ రకాల మద్యం అమ్మకాలు జరిగాయి. జిల్లాలో ప్రతి రోజు అయిదు మద్యం వాహనాలు వచ్చి మద్యం దుకాణాల్లో మద్యంను దిగుమతి చేసేవి. కాని ఆదివారం ఒకరోజే 18 వాహనాల్లో మద్యం వచ్చినట్లు వ్యాపారులు పేర్కొన్నారు. ఒకే రోజు మద్యం మొత్తం విక్రయించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

కిటకిటలాడిన హోటళ్లు

జిల్లాలో సుమారు 62 హోటళ్లు ఉన్నాయి. కొత్త సంవత్సరం వేడుకలు సందర్భంగా జరిగిన మిగతా 2లో..

నిత్య జనగణమనతో దేశభక్తి పెరుగుతుంది

జిల్లా పాలనాధికారి కృష్ణభాస్కర్



కొలనూర్‌లో జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ భాస్కర్, గ్రామ ప్రజలు

కొలనూర్ (కోనరావుపేట), న్యూస్‌టుడే: నిత్య జనగణమన కార్యక్రమంతో ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయతాభావం పెరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ డి.కృష్ణభాస్కర్ అన్నారు. కోనరావుపేట మండలం కొలనూర్‌లో పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన నిత్య జనగణమన కార్యక్రమ ప్రారంభానికి విచ్చేసిన కలెక్టర్‌కు గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు సోమవారం ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ జాతీయ పతాకం ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కేకు కోశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొలనూర్ కొత్త ఏడాది సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. జిల్లాలోనే మొదటి సారిగా కొలనూర్ నిత్య జనగణమన అమలు చేసి పలువురికి ఆదర్శంగా నిలవటం అభినందనీయమని పేర్కొన్నారు. నిత్య జనగణమనకు గ్రామస్థులు, మహిళలు, యువజన సంఘాలు, విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావటం శుభపరిణామమన్నారు. నిత్య జనగణమనతో గ్రామంలో గొడవలు తగ్గి ప్రశాంత వాతావరణం నెలకొంటుదని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటానికి ఎందరో త్యాగధనులు, మహానుభావులు అసువులు బాసారన్నారు. వారి త్యాగాలను ఏడాదికి రెండుసార్లు కాకుండా ప్రతి రోజూ స్మరించుకోవటం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. అందులో భాగంగానే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నిత్య జనగణమనలో గ్రామస్థులు ప్రదర్శించిన స్ఫూర్తి గామాభివృద్ధిలోనూ చూపిస్తే కొలనూర్ తెలంగాణలోనే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని ఆయన తెలిపారు. గ్రామంలో పురుషులు మహిళలను గౌరవించే తీరు చాలా బాగుందని ప్రశంసించారు. అనంతరం సర్పంచి అబ్దుల్‌రషీద్ నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా గ్రామస్థులందరికి ఏర్పాటు చేసిన సేమియాను (తీపి పదార్థాన్ని) కలెక్టర్ ప్రజలతో కలిసి తిన్నారు. తరవాత కలెక్టర్‌కు పంచాయతీ పాలకవర్గం సభ్యులు మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఆకునూరి శంకరయ్య, డీపీఆర్వో మామిండ్ల దశరథం, ఎంపీపీ సంకినేని లక్ష్మి, సర్పంచి రషీద్, ఎంపీడీవో శంకర్‌నాయక్, వార్డు సభ్యులు, మహిళలు, యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు



జిన్నింగ్ చేసి నిల్వ చేసిన పత్తి క్యాండీ

వ్యాపారులకు కనక వర్షం!

- చేయిదాటాక పెరిగిన పత్తి ధర
- రైతుల చేతికి అందింది అంతంతే

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే

కాలమేదైన నష్టపోయేది రైతులే. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటలను విక్రయించాలంటే గిట్టుబాటు ధరలుండవు. పండించిన పంటలను వ్యాపారులకు, దళారులకు, సీసీఐకి విక్రయించి నష్టాలను మూటకట్టుకోవల్సి ఉంటుంది. రైతుల చేతిలోని పంట ఉత్పత్తులన్నీ దళారుల పాలైన తర్వాత పంట ఉత్పత్తులకు ధరలు పెరగడం రైతులకు ప్రయోజనం చేకూరని పరిస్థితి. రైతుల వద్ద ఉన్న పత్తి అంతా అమ్మిన తరవాత పెరిగిన ధరలతో వ్యాపారులు, దళారులకే లాభాలు పంట పండుతోంది. రైతన్నలకు మాత్రమ నష్టాలు మిగిలాయి.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండలాల్లో గత ఏడాది అధిక విస్తీర్ణంలో రైతులు పత్తి పంటను సాగు చేశారు. సాగునీటి వనరులు అంతగా లేని జిల్లాలో రైతులు చాలా మంది వర్షాధారంగానే పత్తిపంటను సాగు చేశారు. జిల్లాలో 50,938 హెక్టార్లలో రైతులు పత్తి పంటను సాగు చేశారు. జిల్లా రైతులు సాగు చేసిన పత్తి పంట ద్వారా 8.51 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. పత్తి పంట పూత దశలో వర్షాలకు దెబ్బతింది. దిగుబడులపై తీవ్ర ప్రభావం పడింది. ఎకరాకు రూ.25 వేలకు పైగా మిగతా 2లో..

వ్యాపారులకు కనక వర్షం!

(మొదటి పేజీ తరువాయి) పెట్టుబడులు పెట్టినప్పటికి రైతులకు 8 క్వింటాళ్లకు మించి దిగుబడులు రాలేదు. దీంతో రైతులు పెట్టిన పెట్టుబడులు రాక ఆందోళనకు గురి చేసింది. పెట్టుబడికి చేసిన అప్పులను తీర్చడానికి చాలా మంది రైతులు దిగుబడి వచ్చిన పత్తిని క్వింటాల్‌కు రూ. 3 వేల లోపు ధరకే దళారులకు విక్రయించారు. ఆ తరవాత సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో క్వింటాల్ పత్తికి రూ.4,320 ధరతో జిల్లాలోని వేములవాడ మండలంలోని సంకెపల్లి, నాంపల్లి, సుద్దాలలోని సీసీఐ కేంద్రాలకు 29,529 క్వింటాళ్ల పత్తిని రైతులు విక్రయించారు. ప్రయివేటు వ్యాపారులకు 94,094.52 క్వింటాళ్ల మేర పత్తిని విక్రయించారు. ఇప్పుడు పత్తికి క్వింటాల్‌కు రూ. 5 వేలు ధర పలకడంతో వ్యాపారులు, దళారులు, సీసీఐకి లాభాలు తెచ్చిపెడుతున్నాయి. డబ్బులు అత్యవసరం అంతగా లేని రైతులు మాత్రం కొద్దో గొప్పో ఇళ్లల్లో పత్తిని నిల్వ చేసుకున్నారు. పెరిగిన ధరలు కొద్ది మందికి లాభాలు తెచ్చిపెట్టగా అధిక శాతం పెరిగిన ధర వ్యాపారులు, దళారులు, సీసీఐకి కనక వర్షం కురిపిస్తోంది.


జిన్నింగ్ మిల్లులో నిల్వ ఉన్న పత్తి

నిల్వ చేసిన రైతులకు ఊరట

పత్తి ధర పెరిగే అవకాశం ఉందని భావించిన కొంత మంది పత్తిపంటను విక్రయించకుండా ఇళ్లలో నిల్వ ఉంచుకున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పత్తి ధర పెరుగుతుండటంతో పత్తిని నిల్వ చేసుకున్న రైతులకు కొంత మేర లాభాలు వచ్చే అవకాశం ఉంది. దాదాపు 60 నుంచి 70శాతంపైగా రైతులు తమ పత్తి పంట ఉత్పత్తులను తక్కువ ధరకు దళారులకు, వ్యాపారులకు, సీసీఐకి విక్రయించుకున్నారు. ఇప్పటికి పెరిగిన ధరతో వ్యాపారులకు, దళారులకు కాసుల పంట పండుతోంది. వేములవాడ మండలంలోని జిన్నింగ్ మిల్లుల్లో పెద్ద ఎత్తున పత్తిని కొనుగోలు చేసి నిల్వ చేశారు. సీసీఐకి విక్రయించిన ధర కంటే ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.1000కి పైగా లాభం రావడంతో రైతులకు కొంత మేర ఖర్చులకు మిగులుబాటు అవుతోంది. పత్తి ధర పెరగక ముందు విక్రయించుకున్న రైతులు క్వింటాల్‌కు రూ.1000 నుంచి రూ. 1,500ల వరకు నష్టాన్ని చవిచూశారు. చాలా మంది రైతులు ఉన్న పత్తి మొత్తం విక్రయించిన తరవాత పత్తి ధర పెరగడంతో రైతులను ఆందోళనకు గురి చేస్తుంది. పెరిగిన ధర దళారులకు, వ్యాపారులకు, సీసీఐకి రూ. లక్షల్లో లాభాలు గడించేలా చేసింది. చాలా జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని జిన్నింగ్ చేసి నిల్వ చేశారు. పెరిగిన ధరలతో జిన్నింగ్ మిల్లులకు కాసుల పంట పండనుంది.

'కొత్త' కిక్కు... రూ.కోట్లలో ఖర్చు!

(మొదటి పేజీ తరువాయి) వ్యాపారంతో రూ.60 లక్షల వరకూ ఆదాయం వచ్చినట్లు వ్యాపారులు పేర్కొన్నారు. పాత సంవత్సరం గడిచిపోతుండటంతో ప్రజలు ఒకరోజు బయటి బిర్యానీల పేరిట ప్రజలు హోటళ్లలో కొనుగోలు చేశారు. హోటళ్లు ఆదివారం కిటకిటలాడాయి. వేలాదిమంది హోటళ్లలో కొనుగోలు చేయడం కనిపించింది.

జనంతో నిండిన బేకరీలు

జిల్లాలో సుమారు 119 బేకరీలు ఉన్నాయి. కేకులు తదితర వాటి అమ్మకాల ద్వారా ఆదివారం రూ.30 లక్షల వరకు ఆదాయం వచ్చిందని బేకరీల యజమానులు తెలిపారు. కేవలం సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో సుమారు 85 బేకరీలు ఉండగా ఒక్కో బేకరీలో సుమారు రూ.1.50 లక్షల నుంచి రూ.1.80 లక్షల వరకు గిరాకీ అయినట్లు దుకాణాల యజమానులు పేర్కొన్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత అనేకమంది కేక్ కట్ చేయడంతో బేకరీలు కిటకిటలాడాయి. ఈ ఏడాది మండల కేంద్రాలు, గ్రామాల్లోనూ కేకులు కోయడంతో ఆయా ప్రాంతాల్లోని బేకరీలకు మంచి గిరాకీ ఏర్పడినట్లు దుకాణాదారులు పేర్కొన్నారు.

పెరిగిన మాంసం విక్రయాలు

చిన్నా చితక కలిపి జిల్లాలో 630 మాంసం దుకాణాలు ఉన్నట్లు మాంసం దుకాణాల అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. జిల్లాలోని మాంసం దుకాణాల ముందు ప్రజలు ఆదివారం గంటల తరబడి నిరీక్షించి మరీ కొనుగోలు చేశారు. సిరిసిల్ల, వేములవాడల్లోనే సుమారు రూ.30 లక్షల వరకూ విక్రయాలు కాగా, మిగితా మండలాల్లో సుమారు రూ.10 లక్షల వరకు అమ్మకాలు సాగినట్లు సంఘ సభ్యులు తెలిపారు.

పూల బొకెలకు డిమాండ్

జిల్లాలో అధికారులకు, నాయకులకు పూల బొకెలు ఇవ్వడానికి కార్యకర్తలు, ఉద్యోగులు పోటీ పడ్డారు. దీంతో పూల బొకెల అమ్మకాలు జోరుగా సాగాయి. జిల్లాలో దాదాపుగా 21 పూల దుకాణాలు ఉండగా సోమవారం సుమారు రూ.7 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు వ్యాపారం జరిగినట్లు పూల దుకాణాదారులు పేర్కొన్నారు. ఒక్కో పూల బొకె రూ.150 నుంచి రూ.1500 వరకు ధర పలికింది. జిల్లా కావడంతో ఈసారి ఉన్న గిరాకీ గతంలో ఎప్పుడూ లేదని పూల వ్యాపారులు వివరించారు.

జోరుగా పండ్ల అమ్మకాలు

జిల్లాలో సుమారు 219 పండ్ల దుకాణాలు ఉండగా రూ. 2 లక్షల వరకు పండ్లను అమ్మినట్లు వ్యాపారులు పేర్కొన్నారు. ప్రతి రోజు జిల్లాలో రూ.50 వేల అమ్మకాలు జరిగేవని ఒక్కరోజే రూ.2 లక్షల అమ్మకాలు జరిగినట్లు పండ్ల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు రాజారాం పేర్కొన్నారు.

మిఠాయిలకు పెరిగిన డిమాండ్

జిల్లాలో దాదాపుగా 114 మిఠాయిల దుకాణాలు ఉన్నాయి. కొత్త సంవత్సరం వేడుకలు సందర్భంగా రూ.10 లక్షల గిరాకీ జరిగింది. సాధారణ సమయంలో ఒక్కో స్వీటు కిలో ధర రూ. 250 నుంచి రూ.600 వరకు ఉండేదని సోమవారం మాత్రం స్వీటు ధర రూ.350 నుంచి రూ.1500 వరకు అమ్మడం జరిగిందని దుకాణాదారులు పేర్కొన్నారు. ఈసారి స్వీట్లకు గిరాకీ బాగా ఉండటంతో అమ్మకాలు బాగా జరిగినట్లు స్వీట్‌హౌజ్ దుకాణాల వ్యాపారులు పేర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గిరాకీ ఉందని వ్యాపారులు పేర్కొన్నారు. ఒకరోజే రూ.1.50 లక్షల గిరాకీ అయిందని సిరిసిల్లలోని ఓ స్వీట్ హౌజ్ దుకాణం యజమాని పేర్కొన్నారు.

న్యాయం చేయాలంటూ నిరసన

గంభీరావుపేట న్యూస్‌టుడే: గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో గ్రామ రెవెన్యూ సహాయకుడు(అసల్‌దారు) వతన్‌దారుకు ఆరు నెలల నుంచి పనిచేస్తున్నా డబ్బులు ఇవ్వక పోవడంతో మనోవేదనకు గురైన గుటం దేవయ్య(38) (వతన్‌దారు) ఆదివారం రాత్రి మృతి చెందాడని అతని కుటుంబీకులు తెలిపారు. ఈ మేరకు అసల్‌దారు ఇంటి ముందు దేవయ్య మృతదేహాన్ని ఉంచి కుటుంబ సభ్యులు, బంధువులు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన అసల్‌దారు వంతు ఆరు నెలల క్రితం ముగిసిందని దేవయ్య వంతు ఇవ్వకపోయినా ఆరు నెలల నుంచి బాధ్యతలు నిర్వహించాడని తెలిపారు. ఈ విషయమై న్యాయం చేయాలని గ్రామపంచాయతీకి, కులం సభ్యులకు, జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఆరు నెలల నుంచి జీతం రాకపోవడంతో ఆర్థిక సమస్యలతో సతమతమైన దేవయ్య మనోవేదనకు గురై ఆరోగ్యం క్షీణించి మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అసల్‌దారు సమక్షంలో న్యాయం జరిగేవరకు మృతదేహాన్ని తీసుకు వెళ్లేది లేదన్నారు.


దేవయ్య మృతదేహంతో బంధువులు

రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

మార్కండేయకాలనీ, న్యూస్‌టుడే : పెద్దపల్లి జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్‌జూనియర్, జూనియర్ విభాగాల్లో వెయిట్‌లిఫ్టింగ్ పోటీలను గోదావరిఖని సింగరేణి క్రీడా మైదానంలోని జిమ్‌లో సోమవారం నిర్వహించారు. జిల్లాలోని అండర్ 17, 20 విభాగాల్లో 98 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు పోటీల నిర్వాహకులు రాజయ్య తెలిపారు. బాలురు విభాగంలో 16 మంది, బాలికల విభాగంలో 16 మంది ప్రతిభ కనబరిచారన్నారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో గోదావరిఖనిలో జరిగే రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు వీరు ప్రాతినిధ్యం వహించనున్నట్లు వెల్లడించారు.

24 గంటల విద్యుత్తుకు సహకారం

- విద్యుత్తు కేంద్రాలకు సరిపడా బొగ్గు రవాణా
- రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి
- ఉద్యోగులకు సింగరేణి సీఎండీ శ్రీధర్ లేఖ

గోదావరిఖని, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు సరఫరాకు సోమవారం నుంచి నిర్ణయించడంతో విద్యుత్తు కేంద్రాలకు సరిపడా బొగ్గును రవాణా చేయాల్సిన అవసరం ఉందని సింగరేణి ఛైర్మన్ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఉద్యోగులకు ఆయన లేఖ రాశారు. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే విద్యుదుత్పత్తి కేంద్రాలకు సరిపడా బొగ్గును అందించగలుగుతామన్నారు. దాని కోసం కార్మికులు, అధికారులు కష్టపడి పనిచేసి, రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు బాధ్యత పోషించాలని సూచించారు. రానున్న మూడు నెలల్లో రోజుకు 2.33 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.14 లక్షల టన్నులను రవాణా చేయాలని పేర్కొన్నారు. డిసెంబరు నాటికి గడిచిన తొమ్మిది నెలల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణా మెరుగుపడిందన్నారు. మట్టి తొలగింపులో కూడా మెరుగైన ఫలితాలు సాధించిందని చెప్పారు. 2016, డిసెంబరు నాటికి 427 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందని, ఈసారి 9 శాతం వృద్ధి సాధించి, 461 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసిందని తెలిపారు. 2016, డిసెంబరు నాటికి 221.7 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించామని, ఈసారి ఇదే నెలకు 28 శాతం వృద్ధి సాధించి, 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించామని వివరించారు. మొదటి తొమ్మిది నెలల్లో 419 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిందని, డిసెంబరు 27న ఒక్క రోజే 2.12 లక్షల బొగ్గును ఉత్పత్తి చేసి రికార్డును సాధించిందని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధితో పాటు బొగ్గుపైనే ఆధారపడి ఉన్న విద్యుదుత్పత్తి కేంద్రాలకు సరిపడా బొగ్గును అందించి, కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.


సింగరేణి సీఎండీ శ్రీధర్

భూగర్భ బొగ్గుగనుల్లో పెరిగిన ఉత్పత్తి

ఆర్జీ-1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి

గోదావరిఖని, న్యూస్‌టుడే: రామగుండం ప్రాంతంలోని ఆర్జీ-1 భూగర్భ బొగ్గుగనుల్లో గతంలో కంటే ఐదు శాతం ఉత్పత్తి పెరిగిందని జీఎం విజయ్‌పాల్‌రెడ్డి వెల్లడించారు. భూగర్భ బొగ్గుగనుల్లో ఉత్పత్తి పెరగడం శుభసూచకమన్నారు. ఉపరితల గనిలో 10 శాతం ఉత్పత్తి పెంచుకున్నామన్నారు. గతంలో కంటే ఉత్పత్తి పుంజుకుందని, రానున్న కాలంలో కూడా ఇదే విధంగా సహకారం అందించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్థానిక జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. డిసెంబరు నెలలో 100 శాతం బొగ్గు ఉత్పత్తి చేశామని, బొగ్గు రవాణాలో 29 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. 20 శాతం ఉత్పాదకత పెరిగిందని, రానున్న కాలంలో ఇదే విధంగా బొగ్గు ఉత్పత్తి పెంచుకుని సంస్థను లాభాల బాటలో నడిపించాలన్నారు. ప్రమాదాల విషయానికి వస్తే కొంతవరకు రక్షణ చర్యలు పటిష్ఠంగానే చేపట్టినప్పటికీ ఇంకా మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రమాదాలను సాధ్యమైనంత మేరకు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, ఇటీవలనే క్యాంటీన్‌ల ఆధునికీకరణతో పాటు నాణ్యమైన అల్పాహారం వడ్డించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. కార్మికులు తమ వస్తువులను భద్రపరుచుకునేందుకు గనులపై నిల్వ డబ్బాలను ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలుస్తున్నామని చెప్పారు. ఆర్జీ-1 ప్రాంతంలో శతశాతం నివాస గృహాలు కల్పించామని, క్వార్టర్ల సమస్య ఈ ప్రాంతంలో లేదన్నారు. వచ్చే వేసవిలో తాగునీరును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా జీడీకే-5 గని ఉపరితల గని ఏర్పాటుకు అందరూ సహకరించాలని కోరారు. పరిసర గ్రామాల ప్రజలు పూర్తి సహకారం అందించాలని, దాని కోసం ప్రస్తుతం సింగరేణి కాలనీల నుంచి వస్తున్న మురుగు నీటి కాలువలను జీడీకే-2ఏ నుంచి మళ్లించి, జనగామ చెరువులోకి తీసుకెళ్తామన్నారు. అధికారులు త్యాగరాజు, హన్మంతరావు, నవీన్, మురళీకృష్ణ, సత్యనారాయణ, ప్రసాదరావు, విజయశంకర్‌రావు, వీరారెడ్డి, గంగాధర్ తదితరులున్నారు.


రామగుండం ఎన్టీపీసీ విద్యుత్తు పరిశ్రమ

ఎన్టీపీసీలో పుంజుకున్న విద్యుదుత్పత్తి

జ్యోతినగర్, న్యూస్‌టుడే: రామగుండం ఎన్టీపీసీ విద్యుత్తు పరిశ్రమ మూడో త్రైమాసికంలో ఉత్పత్తి పుంజుకుంది. ఈ మేరకు గడిచిన 9 నెలల్లో 83.36 పీఎల్ఎఫ్ (ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్)తో 14305.277 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయగలిగింది. గడిచిన డిసెంబరు మాసంలో 82.74 శాతం పీఎల్ఎఫ్‌తో 1600.437 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2017-18 ఆర్థిక సంవత్సరంలో వార్షిక లక్ష్యం 19637 మి.యూ.కు గాను మిగిలిన మూడు మాసాల్లో 5332 మి.యూ. విద్యుత్తు ఉత్పత్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. కాగా రోజుకు 59.2 మిలియన్ యూనిట్ల కంటే అధికంగా ఉత్పత్తి చేస్తేనే నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవచ్చు. ఎన్టీపీసీలోని 500 మెగావాట్ల 4వ యూనిట్‌లో ప్రస్తుతం వార్షిక మరమ్మతులు కొనసాగుతున్నాయి. దీంతో సామర్థ్యం 2000 మెగావాట్లకు చేరుకుంది. ప్రస్తుతం పరిశ్రమ సామర్థ్యం తక్కువగా ఉండటంతో ఉత్పత్తికి అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారు.

సమృద్ధిగా సాగునీటి సరఫరా

పెద్దపల్లి, న్యూస్‌టుడే: పెద్దపల్లి జిల్లా రైతులకు రబీలో సమృద్ధిగా సాగునీటిని సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తామని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. మంథని నుంచి కరీంనగర్ వెళ్తున్న మంత్రి సోమవారం పెద్దపల్లిలోని అంబేడ్కర్ విగ్రహం సమీపంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, పురపాలక సంఘం ఛైర్మన్ ఎలువాక రాజయ్యలు మంత్రిని శాలువతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని డి-83, డి-86 కాలువలకు తగినంతగా నీటి సరఫరా జరగడం లేదని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రైతులకు పూర్తిస్థాయిలో నీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాలువ చివరి భూములకు సైతం నీటిని ఇస్తామన్నారు. దీనిపై సీఈతో మాట్లాడేందుకు రావాలని ఎమ్మెల్యేను ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు తెరాస నాయకులు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, ఛైర్మన్లు


కేకు కోస్తున్న రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ


ముక్కట్రావుపేట చర్చిలో కేకు కోస్తున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్


ఖని: గాంధీనగర్ చర్చిలో కేకు కోస్తున్న సీపీ దుగ్గల్

నూతన సంవత్సర సందడి

నూతన సంవత్సర ప్రారంభరోజైన సోమవారం ఉమ్మడి జిల్లాలో సందడి నెలకొంది... సెలవురోజైనప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని కేకులు కోశారు.. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు సైతం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాలేజీల్లో విద్యార్థులు నృత్యాలు చేశారు. దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. మహిళలు నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఇళ్ల ముందు రంగవల్లులు తీర్చిదిద్దారు..

-న్యూస్‌టుడే, యంత్రాంగం




కేకు కోస్తున్న కరీంనగర్ జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్


కేకు కోస్తున్న సిరిసిల్ల రాజన్న జిల్లా పాలనాధికారి క్రిష్ణభాస్కర్


కేకు కోస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి


హైదరాబాద్ ప్రగతి భవన్‌లో సీఎంను కలిసిన జడ్పీ ఛైర్‌పర్సన్ ఉమ


మంథినిలో ముగ్గు వేస్తున్న మహిళ


సింగాపూర్ కిట్స్ కళాశాలలో విద్యార్థినుల నృత్యం

417 మంది.. మూడేళ్లు ఎన్నికలకు దూరం

జాబితా విడుదల చేసిన ఎన్నికల కమిషన్

చిగురుమామిడి, న్యూస్‌టుడే: గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ఖర్చుల వివరాలు సమర్పించని కారణంగా అభ్యర్థులపై రాష్ట్ర ఎన్నికల సంఘం కఠిన చర్యలు చేపట్టింది. చిగురుమామిడి మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో వార్డు సభ్యులుగా పోటీ చేసి జమాఖర్చులు సమర్పించని 370 మందిని.. సర్పంచి పదవి కోసం నిలబడిన 47 మందిని.. మూడేళ్ల పాటు పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ నోటీసులు జారీ అయ్యాయి. ఈ మేరకు డిసెంబరు 22న ఎండీవో కార్యాలయానికి నోటీసుల జాబితా ఉత్తర్వులు వచ్చాయని ఎండీవో ఖాజామొయినొద్దీన్ వెల్లడించారు. ఆయా వార్డు సభ్యులు, సర్పంచి అభ్యర్థులు పోటీ చేసి ఓడిపోయారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో తిరిగి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్న తరుణంలో ఈ వేటు వారికి ఇబ్బందిగా పరిణమించింది.

నేడు భాజపా పదాధికారుల సమావేశం

ముకరంపుర(కరీంనగర్), న్యూస్‌టుడే : భారతీయ జనతా పార్టీ జిల్లా పదాధికారుల సమావేశం ఈనెల 2న నగరంలోని శివనరేశ్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పార్టీ పదాధికారుల సమావేశానికి భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మధ్యప్రదేశ్ ఎంపీ కైలాస్ విజయ్ వర్గీస్ హాజరవుతున్నట్లు చెప్పారు. 2న ఉదయం 10 గంటలకు కరీంనగర్‌కు చేరుకుంటారని, 10.30 గంటలకు శివనరేశ్ ఫంక్షన్ హాల్‌లో జరిగే మీడియాతో మాట్లాడుతరని అన్నారు. అనంతరం పదాధికారుల సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు కొరివి వేణుగోపాల్, బాస సత్యనారాయణరావు, కన్నబోయిన ఓదెలు, న్యాయలకొండ నారాయణరావు, గణపతి ఉన్నారు.

47 మంది హెడ్‌కానిస్టేబుళ్లకు పదోన్నతులు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న 47 మంది హెడ్‌కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా పదోన్నతి కల్పిస్తూ నార్త్‌జోన్ ఐజీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పదోన్నతి, బదిలీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

రైతాంగ సమస్యలపై పోరుబాట

జమ్మికుంట, న్యూస్‌టుడే: రైతాంగ సమస్యలపై పోరుబాట సాగించాలని జమ్మికుంటలో రెండు రోజుల పాటు జరిగిన సీపీఎం జిల్లా 8వ మహాసభల్లో తీర్మానం చేశారు. జిల్లాలో సేద్యానికి సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర, యాభై ఏళ్లు దాటిన రైతులకు రూ.5వేల పింఛనుతోపాటు, కార్మిక సమస్యలపై పోరు సాగించేందుకు నిర్ణయాలు తీసుకున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ముకుందరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన జమ్మికుంటలో జరిగిన మహాసభల నిర్ణయాలను వెల్లడించారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, కార్మికులకు సమాన వేతనం రూ.18 వేలు ప్రకటించాలనే డిమాండ్‌ను తీర్మానం చేశామని చెప్పారు. దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలని, కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్యను అందించాలని తెలిపారు. నిరుపేదలకు రెండు పడకల గదుల ఇళ్లు మంజూరు చేయాలని సభలో తీర్మానం చేశామని వివరించారు. ఉద్యమం ద్వారా సమస్యలను సాధించేందుకు పోరాటాలు చేయాలని నిర్ణయించామన్నారు. రైతాంగ, కార్మిక, పలు ప్రజా సమస్యలను సభలో కేంద్ర, రాష్ట్ర కమిటీ ప్రతినిధుల సమక్షంలో సమీక్షించామన్నారు. రానున్న రోజుల్లో నాయకులు, కార్యకర్తలు ఉద్యమించేందుకు రంగం సిద్ధం చేస్తామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు పోరు సాగిస్తామన్నారు. ఆయన వెంట సీపీఎం నాయకులు మిల్కూరి వాసుదేవరెడ్డి, కొప్పుల శంకర్ ఉన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ముకుందరెడ్డి

సీపీఎం జిల్లా కార్యదర్శిగా ముకుందరెడ్డి

జమ్మికుంటలో నిర్వహించిన జిల్లా 8వ మహాసభల్లో సీపీఎం జిల్లా కమిటీని కేంద్ర, రాష్ట్ర నాయకులు నాగయ్య, వీరయ్య, ప్రతినిధుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శిగా గీట్ల ముకుందరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులుగా వర్న వెంకట్‌రెడ్డి, మర్రి వెంకటస్వామి, కమిటీ సభ్యులుగా మిల్కూరి వాసుదేవరెడ్డి, బండారి శేఖర్, గుడికందుల సత్యం, బీమా సాహెబ్, సుంకరి సంపత్, వెలమరెడ్డి రాజిరెడ్డి, మాడిశెట్టి భాగ్యలక్ష్మి, వరాల రవికుమార్‌లు ఎన్నికైనట్లు కార్యదర్శి ముకుందరెడ్డి చెప్పారు.

కుమ్మరులను బీసీ 'ఏ'లో చేర్చాలి

తెలంగాణచౌక్, : రాష్ట్రంలో కుమ్మర సామాజిక వర్గీయులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజమల్లయ్య అన్నారు. సోమవారం కరీంనగర్‌లో జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడారు. బీసీ బిలో ఉన్న తమ సామాజిక వర్గీయులను బీసీ ఏలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు వృద్ధాప్య పింఛను కింద నెలకు రూ.5 వేలు ఇవ్వాలని, హైదరాబాద్‌లో కుమ్మరులకు శిక్షణ కేంద్రం, పది ఎకరాల భూమి కేటాయించి భవనం నిర్మాణం చేయాలని, గ్రామ దేవత ఆలయాల్లో పూజారులుగా పనిచేస్తున్న కుమ్మరులకు ఐదువేలు గౌరవ వేతనం ఇవ్వాలని, ఫెడరేషన్‌కు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాజమల్లన్నను సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు ఉప్పునూటి ఇస్తారి అధ్యక్షత జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నార్లపురం చంద్రమౌళి, కరీంనగర్ జిల్లా ప్రధానకార్యదర్శి చత్రపతి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు టి.కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కుమ్మర సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజమల్లన్నను సన్మానిస్తున్న దృశ్యం

సిరిసిల్ల

శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో కుంకుమ పూజలు

సుద్దాల (కోనరావుపేట) : కోనరావుపేట మండలం సుద్దాలలో శ్రీచెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మహిళలు సోమవారం కుంకుమ పూజలు చేశారు. ఉత్సవమూర్తులకు ప్రీతిపాత్రమైన కుంకుమ, గాజులు, పూలతో పూజలు చేశారు. అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య స్వామికి మంత్రోచ్ఛరణలతో పూజలు చేయగా మహిళలు కుంకుమ, పూలు సమర్పించారు.

సమస్య: సిరిసిల్లలోని శాంతినగర్‌లో మురుగుకాల్వ చెత్తా చెదారంతో పేరుకుపోయింది. శుభ్రం చేయించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. **- మల్లీశ్వరి, శాంతినగర్**

సమాధానం : శాంతినగర్‌లోని మురుగు కాలువను శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించాం.
- సామల పావని, మున్సిపల్ ఛైర్‌పర్సన్



మీరూ స్పందించండి

మీ గ్రామాల్లో, పట్టణాల్లో సమస్యలా? రహదారులు దెబ్బతిన్నాయా? కాలువల్లో మురుగు నిండిందా? రహదారుల వెంట చెత్త దర్శనమిస్తోందా?.. ఇలాంటి సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' మీకో అవకాశం కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పేరు, ఊరు, చిరునామాతో ఈ కింద ఇచ్చిన వాట్సప్ నంబర్లకు పంపించండి. సమస్యలను స్వయంగా పరిశీలించి ప్రచురిస్తాం.

సిరిసిల్లపట్టణం,న్యూస్‌టుడే

సిరిసిల్ల పట్టణం	:9989599966
సిరిసిల్ల రూరల్	:9490525855
ఇల్లంతకుంట	:80085 73531
ఎల్లారెడ్డిపేట	:9440243126
గంభీరావుపేట	:9652178728
ముస్తాబాద్	:9491738893

సమస్య : సిరిసిల్లలోని సుభాష్‌నగర్ ప్రాంతంలో మురుగు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించింది. చర్యలు తీసుకోవాలి. **-సత్తార్, సుభాష్‌నగర్**

సమాధానం : మురుగు కాలువ నిర్మాణం పరిశీలించాం. ఒక చోట నిర్మాణంలో నాణ్యత లోపించింది. గుత్తేదారు దృష్టికి తీసుకువెళ్లాం. మరమ్మతులు చేయిస్తాం
-సామల పావని, మున్సిపల్ ఛైర్‌పర్సన్



సమస్య : కార్మిక క్షేత్రంలోని బి.వైనగర్‌లో మురుగు కాల్వలు 20ఏళ్ల కిందట నిర్మించారు. అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటిని తొలగించి నూతన నిర్మాణాలు చేపట్టాలి. **-జనార్దన్,బి.వైనగర్**

సమాధానం : మురుగు కాల్వలను నిర్మించేందుకు టెండర్లు నిర్వహించి గుత్తేదార్లకు నిర్మాణ పనులు అప్పగించాం. **-సామల పావని, మున్సిపల్ ఛైర్‌పర్సన్**



సమస్య : సిరిసిల్ల శివారులోని రగుడు జంక్షన్ వద్ద ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు లేవు. **- రమణ,సిరిసిల్ల**

సమాధానం: పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయిస్తాం.**- గంగయ్య, కలెక్టరేట్ ఏఓ.**



ఘనంగా శోభాయాత్ర

ఇల్లంతకుంట, న్యూస్‌టుడే: ఇల్లంతకుంట మండలంలోని జంగంరెడ్డిపల్లెలో సోమవారం రాత్రి రామలింగేశ్వరస్వామి మహాశోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆలయంలో రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించారు. సోమవారం ప్రత్యేకంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను సోమవారం పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ సామల పావని అభినందించారు. ఈ నెల 3 నుంచి 9 వరకు దిల్లీలో జరిగే పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారు. తొర్రూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జాతీయస్థాయికి ఎంపికైన ఈ విద్యార్థులను పావని ప్రత్యేకంగా అభినందించి మరిన్ని విజయాలు సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని లత, భారతి ఫౌండేషన్ మేనేజర్ ప్రణీత్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రాందాస్, పెటా అధ్యక్షులు ప్రభాకర్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇల్లంతకుంట, న్యూస్‌టుడే: వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు సరఫరా నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఇల్లంతకుంట మండల కేంద్రంలో సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు సిద్దం వేణు మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎకరానికి రూ. 8వేల పెట్టుబడిని ప్రభుత్వం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు గొడుగు తిరుపతి, ఉపాధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌లో యువకుల నృత్యాలు



బండలింగంపల్లిలో కేకుకోస్తున్న సర్పంచి నర్సాగౌడ్, యువకులు

అంబరాన్నంటిన నూతన సంబరాలు

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో సోమవారం నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నారులు, యువతులు, యువకులు, మహిళలు కేకులు కోసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. కుర్చీ పరుగు, కోలాటాలు ఆడారు. యువకులు నృత్యాలతో హోరెత్తించారు. బాణాసంచా కాల్చి వేడుకల్లో మునిగి తేలారు. మిఠాయిలు పంచిపెట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి స్థానిక చర్చిలో పేదలకు దుస్తులు వితరణ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు కులేరి యేసురత్నం, కులేరి కిషోర్, మధుబాబు, ఏసుదాస్, క్రీస్తుదాస్ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై శ్రీనివాస్ నేతృత్వంలోని పోలీసులు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టారు. 2018 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ విద్యార్థులు, యువత, ప్రజలు, ఉద్యోగులు ఆనందోత్సాహాలతో గడిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గొల్లపల్లిలోని కేకుల దుకాణాలు కొనుగోలు దారులతో కిక్కిరిసిపోయాయి. వివిధ ఆకృతులలో తయారు చేసిన కేకులు ఆకట్టుకున్నాయి.

ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పలుగ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కేకుకోసి మిఠాయిలను పంచుకున్నారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సర వేడుకలకు సంబంధించిన ముగ్గులు వేసి మహిళలు ఆనందంగా గడిపారు.



తంగళ్లపల్లిలో పాల్గొన్న కేకే యువసేన నాయకులు

గంభీరావుపేట : గంభీరావుపేటలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం వేళ ఇంటి ముంగిళ్ల వద్ద అందమైన ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. యువకులు కేకుకోసి సంబరాలు జరుపుకున్నారు.

తంగళ్లపల్లి : తంగళ్లపల్లి మండల కేంద్రంలో కేకే యువసేన మండల అధ్యక్షులు రాపెల్లి ప్రదీప్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకుకోసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కేకే యువసేన నాయకులు పయ్యావుల శ్రీనివాస్, మల్లికార్జున్, ప్రదీప్, ఆశిష్, శేఖర్, నిఖిల్, వేణు, యోగి, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. యువజన సంఘాలు, కళాశాలల్లో, చిన్నారులు కేకుకోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

పశువుల నీటి తొట్లు నిర్మిస్తే మేలు

తంగళ్లపల్లి, న్యూస్‌టుడే: పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి తొట్లను నిర్మించారు. చాలా చోట్ల వీటిలోకి నీటి సౌకర్యం కల్పించకపోవడంతో సగానికి పైగా గ్రామాల్లో నీటి తొట్లు శిథిలమయ్యాయి. కొన్నింటికి నీటి సౌకర్యం ఉన్నా పాలకుల నిర్లక్ష్యం మూలంగా తొట్టిలు కనుమరుగయ్యాయి. రానున్న వేసవి కాలంలోనైనా ఉన్న తొట్లలో నీటి సౌకర్యం కల్పించి పశువులకు తాగునీరు అందించే విధంగా వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.



తంగళ్లపల్లిలో పశువుల తొట్టి

ఎండిపోయిన చెట్లు.. పొంచిఉన్న ముప్పు

సిరిసిల్లగ్రామీణం, న్యూస్‌టుడే: సిరిసిల్ల మండలం చంద్రంపేట గ్రామశివారులోని పెట్రోల్ పంపునకు కొద్ది దూరంలో సిరిసిల్ల - కోనరావుపేట ప్రధాన రహదారి పక్కనే రెండు ఎండిపోయిన చెట్లు ప్రమాదకరంగా మారాయి. వాటి పక్క నుంచే ప్రధాన రహదారి ఉండడంతో ఎండిపోయిన చెట్లు ఎప్పుడు కూలిపోతాయోనని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు స్పందించి ఎండిపోయిన చెట్లను తొలగించి ఆ స్థానంలో కొత్త మొక్కలను నాటాలని కోరుతున్నారు.



చంద్రంపేట శివారులో ప్రధాన రహదారి పక్కనే ఎండిపోయిన చెట్లు

దోబీఘాట్ నిర్మాణం కోసం పాలనాధికారికి లేఖ

దేశాయపల్లి(బోయినపల్లి): దేశాయపల్లిలో దోబీఘాట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టరు కృష్ణభాస్కర్‌కు చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ లేఖ రాశారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల కోసం పర్యటించినప్పుడు రజకులు దోబీఘాట్ లేకపోవడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రజకుల వృత్తికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు దోబీఘాట్‌ల నిర్మాణం త్వరితగతిన జరిగేవిధంగా చొరవ తీసుకోవాలని సూచించారు.

సిరిసిల్ల

రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గం

రాజన్నపేట(ఎల్లారెడ్డిపేట) : ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేటలో రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా చల్ల రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గోగూరి బాపురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాది రెడ్డి రాంరెడ్డి, సహాయ కార్యదర్శిగా కళ్లూరి సురేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. రాజిరెడ్డి, రాజిరెడ్డి, సత్తిరెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, భగవంతరెడ్డి, వెంకటరమణారెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి సలహాదారులుగా వ్యవహరించనున్నారు.

గోరుముద్దకు ఏదీ సహకారం

దాతలు స్పందిస్తే మేలు

గంభీరావుపేట, న్యూస్‌టుడే

పదోతరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ఉదయం సాయంత్రం విద్యార్థులకు ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రత్యేక తరగతుల సమయంలో ఆర్థికలేమితో ఉంటూ చదువు బోధపడదనే ఉద్దేశంతో దాతల సహకారంతో గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం 13 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, అధికారులు ముందుకు వచ్చి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ప్రత్యేక తరగతులు ప్రారంభమై 40 రోజులకు పైగా అవుతున్నా మండలంలో గోరుముద్దకు స్పందన లేదు.

అమలుకు ఏదీ ప్రయత్నం

ఉపాధ్యాయుల చొరవతో మండలంలో నాలుగుచోట్ల గోరుముద్ద కార్యక్రమం ప్రారంభమైంది. ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం విద్యార్థులకు అందించడంపై దృష్టి సారించకపోవడంతో విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్నారు. మండలంలో అల్పాహారం అందజేయడానికి దాతలు ఉన్నా ప్రయత్నలోపం విద్యార్థులకు శాపంగా మారింది. ఇందుకు జిల్లాస్థాయి అధికారులు సైతం చొరవ చూపాల్సిన అవసరం ఉంది. 12 ఉన్నత పాఠశాలలతో పాటు, ఆదర్శ పాఠశాలకు సైతం అల్పాహారం అందాల్సి ఉంది. కేవలం నాలుగు పాఠశాలల్లోనే ఇది అమలవుతోంది. మల్లారెడ్డిపేట ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు యాదగిరిరెడ్డి, ముచ్చర్ల పాఠశాలకు గ్రామస్థుడు వంగ రవీందర్‌రెడ్డి, గోరంట్యాల పాఠశాలకు స్థానిక ఎంపీటీసీ సభ్యుడు కొమిరిశెట్టి లక్ష్మణ్, సముద్రలింగాపూర్ పాఠశాలకు పూర్ణచందర్‌రావులు గోరుముద్దకు దాతలుగా నిలిచారు. పక్కమండలమైన ముస్తాబాద్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు స్థానిక జడ్పీటీసీ సభ్యుడు జనగామశరత్‌రావు అల్పాహారం అందిస్తున్నారు.


బాలికల పాఠశాలలో ప్రత్యేక తరగతులు

దాతలు సహకరించాలి



అనూష, బాలికల ఉన్నత పాఠశాల, గంభీరావుపేట

ప్రత్యేక తరగతులు దాదాపు 50 రోజుల నుంచి నిర్వహిస్తున్నారు. అల్పాహారం మా పాఠశాలకు అందించేవారు లేరు. దాతలు సహకరించాలి. ఉదయం ఎనిమిది గంటలకు నర్మాల నుంచి గంభీరావుపేటకు వస్తున్నాము. పాఠశాలకు వచ్చిన మాకు సాయంత్రం 5.30 వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు.

గోరుముద్దలో భాగస్వాములు కావాలి



బంతిలాల్, మండల విద్యాధికారి

మండలంలోని నాలుగు పాఠశాలల్లో దాతల సహకారంతో గోరుముద్ద కార్యక్రమం నడుస్తుంది. దాతలు ముందుకు రావాలని చాలా మంది ప్రజాప్రతినిధులకు సైతం విన్నవించాం. కొత్త సంవత్సరంలో మిగతా పాఠశాలల్లో గోరుముద్ద కార్యక్రమం ప్రారంభిస్తాం.

అభివృద్ధి పనుల పరిశీలన

ముస్తాబాద్, న్యూస్‌టుడే: ముస్తాబాద్ పెద్దచెరువు కట్ట మరమ్మతులతో పాటు మినీట్యాంకుబండ్ సుందరీకరణ పనులను సర్పంచి నల్ల నర్సయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సోమవారం పరిశీలించారు. రూ.6.50కోట్ల వ్యయంతో చేపట్టిన మినీట్యాంకుబండ్‌కు సంబంధించిన సుందరీకరణ పనులు దాదాపు 70శాతానికి పైగా పనులు పూర్తయినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జడ్పీకో-ఆప్షన్ సభ్యుడు సర్వర్‌పాషా, సెస్‌డైరెక్టర్ విజయరామారావు, ఎంపీటీసీ మండల ఫోరం అధ్యక్షుడు జంగం సిద్దయ్య, పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బత్తుల అంజయ్య, ఉపాధ్యక్షుడు కనమేని శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికే నిరంతర విద్యుత్తు

ముస్తాబాద్, న్యూస్‌టుడే: రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం 24గంటల విద్యుత్తు సరఫరా చేస్తుందని పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బత్తుల అంజయ్య అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం జరుపుకున్నారు. మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బత్తుల అంజయ్య మాట్లాడుతూ పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గం పదవీ కాలం ఆరు నెలలు పొడిగించడం పట్ల సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కనమేని శ్రీనివాసరెడ్డి, కమిటీ డైరెక్టర్లు గాండ్ల సుమతి, చెవుల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అంజయ్య

'భీమా కోరేగావ్' దళితుల విజయం చరిత్రాత్మకం

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: 'భీమా కోరేగావ్' దళితులు సాధించిన విజయం చారిత్రాత్మక జేఏసీ టీయూ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు గుడిసె ప్రభాకర్ అన్నారు. జేఎసీటీయూ జేపిసి ఆధ్వర్యంలో సోమవారం భీమా కోరేగావ్ విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1, 1818న 500 మంది దళిత పోరాట యోధులు పీష్వా సైనికుల బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడటానికి సిద్ధమై, వారిని బాజీరావు శిబిరం వైపు తరిమికొట్టారన్నారు. అందులో భాగంగానే 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జేఎసిటియూ జేపిసి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడిసె పవన్ కుమార్, గుండా శ్యాం, ఉదయ్, దావీదు, అనిల్, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


ప్రత్యేకంగా అలంకరించిన వాహనం


ఆభరణాలను ఊరేగింపుగా తీసుకువెళుతున్న మాలధారులు

ఘనంగా అయ్యప్ప స్వామి శోభాయాత్ర

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మహాపడి పూజ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి శోభాయాత్రను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి ఆభరణాలు, ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధులు గుండా వైభవంగా ఊరేగించారు. ఆలయ నమూనాతో అలంకరించిన వాహనం ఆకట్టుకుంది. రాత్రి అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని జరిపారు. మాలధారుల భక్తిపాటలు, భజనలు, అయ్యప్ప శరణుఘోషతో గ్రామం మారుమోగింది. పలువురు భక్తులు ఆలయాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

3న పూలే వారోత్సవాలు

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 3న పూలే వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల దేవరాజు తెలిపారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం నాయకుల సమావేశం జరిగింది. స్థానిక పద్మనాయక కళ్యాణ మంటపంలో ఈ వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని 40 మంది ఉపాధ్యాయినులకు సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర భిక్కునాయక్, మండల అధ్యక్షులు నరేందర్, యాదగిరి, లక్ష్మీనారాయణ, రవి, లచ్చయ్య, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

కుట్లు శిక్షణ.. భవితకు రక్షణ

వృథా వస్తువులతో అలంకరణలు

ముస్తాబాద్, న్యూస్‌టుడే: చదువుతోపాటు విద్యార్థినులు కుట్లు, అల్లికలు, వృథావస్తువులతో వివిధ ఆకృతులను తయారు చేస్తున్నారు. పేద, మధ్యతరగతికి చెందిన గ్రామీణ ప్రాంత విద్యార్థినులు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో చదువుకుంటున్నారు. వీరికి చదువుతోపాటు భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందేందుకు వృత్తివిద్యలో శిక్షణ ఇస్తున్నారు. ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 142 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. వీరు చదువుతోపాటు ఆటపాటల్లో రాణిస్తున్నారు. ఇప్పటికే గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో జరిగిన నృత్యపోటీల్లో పాల్గొని తృతీయ బహుమతి సాధించారు. ఈయేడు రాజన్నసిరిసిల్లలో రెండుసార్లు జిల్లా స్థాయి నృత్య పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచారు. విద్యార్థినులకు ఆయా అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నామని ఉపాధ్యాయినులు అంటున్నారు. బోధనా సమయంలో అనంతరం ఆయా అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని చెబుతున్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఉద్యోగం రాకపోయినా విద్యార్థినులు ఇప్పుడు పొందిన శిక్షణతో స్వయం ఉపాధి పొందే వీలుంటుందని తెలిపారు. వారుసైతం ఉత్సాహం చూపుతున్నారని గ్రామీణ ప్రాంతంలోని బాలికలకు ఇటువంటి శిక్షణలు ఎంతో అవసరమన్నారు.


వృథావస్తువులతో తయారుచేసిన వస్తువులు

భవిష్యత్తుకు భరోసా



కోమటి పూజిత 8వ తరగతి

నేను 6వ తరగతిలో ఇక్కడ చేరాను. అప్పటి నుంచి కుట్లు, అల్లికల్లో శిక్షణ పొందుతున్నా. పేపర్ కటింగ్ ద్వారా మొదట ఆరంభించా. చిన్నచిన్న బ్లౌజులు కుడుతున్నాను. ఫ్రాక్, లెగ్గిన్, కుట్లు, గొలుసుకుట్లలో తర్ఫీదు పొందుతున్నా. భవిష్యత్తులో ఉపాధి పొందవచ్చనే ధైర్యం ఉంది. చదువుతోపాటు ఇటువంటివి నేర్పించడం వల్ల ఇది మా భవిష్యత్తుకు భరోసానిస్తుంది.

వృత్తి విద్యలో శిక్షణ బాగుంది



-సడిమెల సంధ్య 10వ తరగతి

మా పాఠశాలలో చదువుతోపాటు కుట్లు శిక్షణను నేర్చుకున్నాను. రంగు రంగుల పూసల ద్వారా చేతి పర్సులను తయారు చేస్తున్నా. వృత్తి విద్యలో బాగంగా నేర్చుకున్న పర్సులను తోటి విద్యార్థినులకు నేర్పిస్తున్నాను. చిన్నబ్యాగులు, దుస్తులు కుడుతున్నాను. ఇప్పుడు చదువుపై దృష్టిసారించా. పదిలో రాణించడానికి ప్రత్యేక తరగతులు బోధిస్తున్నారు.

వృథా వస్తువులతో గాజుల తయారీ



గాజె రమ్య 7వ తరగతి

మా పాఠశాలలో వృత్తి విద్యలో భాగంగా కుట్లు, గాజుల తయారీ, చెవికమ్మలు, చీర పిన్నులు తయారు చేయడం వంటి వాటిపై రోజూ ఒక గంటపాటు శిక్షణ అందిస్తున్నారు. నేను కుట్లుతోపాటు పనికిరాని పడవేసిన గాజులను సేకరించి నూతన గాజులువాటిని తయారు చేయడం నేర్చుకున్నా. వాటితోపాటు రంగు రంగుల కమ్మలు చెవిదిమ్మలు చేయడం నేర్చుకున్నా.


ముస్తాబాద్ కస్తూర్బా విద్యాలయంలో కుట్లుశిక్షణ పొందుతున్న విద్యార్థినులు

చదువుతోపాటు వృత్తివిద్యా తరగతులు



- శ్రీలత ప్రత్యేకాధికారి

పాఠశాలలో చదువు, వృత్తివిద్యతో పాటు విద్యార్థినులు ఆటపాటలతో పాటల్లో రాణిస్తున్నారు. ప్రతీరోజు మధ్యాహ్న సమయంలో రెండు తరగతులకు వృత్తివిద్య కోర్సులో కుట్లు, అల్లికల తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థినులు పేపర్ కటింగ్ ద్వారా నేర్చుకుని వివిధ రకాల చిన్న చిన్న దుస్తులను కుడుతున్నారు. నిరుపయోగవస్తువులతో గాజులు, చెవిదిమ్మలు, పర్సులు, వివిధ రకాల వస్తువులను తయారు చేస్తున్నారు. వృత్తివిద్య ఎంతో ఆత్మస్థైర్యం నింపుతుంది. నృత్యం పోటీల్లో మా కేజీబీవీ విద్యార్థినులు గత ఏడు రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించారు. ఈయేడు రెండు సార్లు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందారు.



వేడుకల్లో డీఐజీ పి.ప్రమోద్‌కుమార్, సీపీ కమలాసన్‌రెడ్డి

డీఐజీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : కరీంనగర్ రేంజ్ పరిధిలోని పలువురు పోలీసు అధికారులు సోమవారం డీఐజీ పి.ప్రమోద్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా సమర్థంగా పనిచేశారని అధికారులను అభినందించారు. కరీంనగర్, రామగుండం కమిషనర్లు వి.బి కమలాసన్‌రెడ్డి, విక్రమ్ జిత్ దుగ్గల్, సిరిసిల్ల ఎస్పీ విశ్వజిత్ కంపాటిలతో పాటు పలువురు పోలీసు అధికారులు డీఐజీకి శుభాకాంక్షలు తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు



నిర్వాహకులకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు

దేశరక్షణకు కంకణబద్ధులు కావాలి

కోరుట్లలో నిత్య జనగణమన ప్రారంభం ● రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు

కోరుట్ల, న్యూస్‌టుడే: దేశరక్షణకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని ఎమ్మెల్యే అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని కిరాణవర్తక సంఘం ఆధ్వర్యంలో జాతీయ రహదారి వెంబడి పాతబస్టాండు నుంచి చిన్నతోటవాడవరకు 101 జాతీయ జెండాలను ఏర్పాటు చేయగా వివిధ రంగాల్లో ప్రముఖులు, ప్రజాప్రతినిధులు జాతీయపతాకాలను ఎగురవేశారు. మువ్వన్నెల జెండాల రెపరెపల మధ్య నిత్య జనగణమనకు శ్రీకారం చుట్టారు. పాతబస్టాండు వద్ద ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జాతీయపతాకాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రముఖులు, పట్టణ ప్రజలు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించగా పండుగ వాతావరణం తలపించింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ నిత్య జనగణమనలో ప్రతి ఒక్కరు పాల్గొని దేశభక్తిని చాటాలన్నారు. దేశభక్తి, జాతీయత భావాన్ని పెంపొందించేలా కిరణావర్తక సంఘం వారు నిత్య జనగణమనను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో అసువులుబాసిన వారి ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రోజు ఉదయం 9గంటలకు జాతీయగీతం ఆలపించే ముందు ప్రజలు అప్రమత్తమయ్యేందుకు 20 సెకన్ల పాటు సైనిక సంగీతం మైకుల ద్వారా వస్తుంది. అనంతరం 52 సెకన్ల పాటు జాతీయగీతం వస్తుంది. ఆ సమయంలో ఎక్కడి వారక్కడే నిలబడి వందనం చేసి జనగణమనలో పాల్గొని దేశఔన్నత్యాన్ని చాటాలి. ఈ సందర్భంగా సోమవారం నిత్య జనగణమన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్మన్ శీలం వేణుగోపాల్, వైస్ ఛైర్మన్ రఫీయొద్దీన్, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ లోక బాపురెడ్డి డీఎస్పీ మల్లారెడ్డి, కిరాణావర్తక సంఘ అధ్యక్షుడు చిద్రాల అశోక్, నీలి సంతోష్, సోమశేఖర్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

రైతులకు మద్దతు ధర చెల్లిస్తేనే తెరాసకు మనుగడ

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర చెల్లిస్తేనే తెరాస ప్రభుత్వం రాష్ట్రంలో మనుగడ సాధిస్తుందని భారతీయ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసుదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 36 వేల ఎకరాల్లో వరి, 1 లక్ష ఎకరాల్లో పత్తి, 7 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 8500 ఎకరాల్లో మిర్చి సాగును రైతులు చేపట్టినట్లు తెలిపారు. పంటల ఆరంభం దశలో ప్రకృతి వైపరీత్యాలతో రైతులు అధిక పెట్టుబడులకు ఓర్చి పంటలకు సాగు చేశారని తెలిపారు. కాని విపణిలో దళారులు అడ్డాలు వేయడంతో మద్దతు ధర దక్కడం లేదన్నారు. క్వింటాల్ పత్తికి కనీస మద్దతు ధర రూ. 43 వందలు, వరికి రూ. 1590తో పాటు బోనస్‌గా రూ. 1 వెయి చెల్లించాలని కోరారు. 60 ఏళ్లు పైబడిన ప్రతి రైతుకు రూ. 5 వేల పించన్, దళితులకు మూడెకరాల భూ పంపిణీ చేయాలన్నారు. రైతు కుటుంబాలకు ఆరోగ్యకార్డులు, ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగు నీరందిస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్‌చేశారు. రైతుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న తెరాస ఆగడాలను అరికట్టేందుకు కిసాన్‌మోర్చ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్య, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు కాసర్ల తిరుపతి రెడ్డి, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, రమేశ్, సమ్మయ్య, సదానందం, రాజు, శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి



నియామక పత్రాన్ని అందచేస్తున్న సీనియర్ నాయకులు కౌశిక్‌రెడ్డి

డీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

హుజూరాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: డీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా హుజూరాబాద్ మండలం జూపాకకు చెందిన ఇల్లందుల శ్రీనివాస్‌ను నియామకం చేసినట్లు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పాడి కౌశిక్‌రెడ్డి అందచేశారు. ఆయన నియామకానికి సహకరించిన పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గూడూరు స్వామిరెడ్డి, మండలశాఖ అధ్యక్షులు నేరెళ్ల మహేందర్‌గౌడ్, పట్టణశాఖ అధ్యక్షుడు కాజిపేట శ్రీనివాస్, సీనియర్ నాయకులు కె.రాజిరెడ్డి, కె.శంకర్, కె.నరేశ్ పాల్గొన్నారు. అలాగే డీసీసీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా హుజూరాబాద్ పట్టణానికి చెందిన మేకల రాంచందర్‌ను నియామకం చేస్తూ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి తుమ్మేటి సమ్మిరెడ్డి నియామక పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు సొల్లు బాబు, ఇలాసాగరం సుమత, శ్రీనివాస్, దశరథం, అంజి, కోడెం నర్సింగం, షఫీ పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి



రవిశంకర్‌కు ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

నల్లగొండ(కొడిమ్యాల), న్యూస్‌టుడే: వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, నల్లగొండ వంటి పుణ్యక్షేత్రాలను యాదాద్రి మాదిరిగానే ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేయనున్నారని తెరాస రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షుడు సుంకె రవిశంకర్ అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం ఆరంభాన్ని పురస్కరించుకుని నల్లగొండ గ్రామంలోని శ్రీలక్ష్మినర్సింహస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ వినోద్ కుమార్ కుటుంబాలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ స్వామి వారి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు దేవాలయాల అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేవాలయాల అభివృద్ధికై కంకణం కట్టుకుని కృషి చేస్తున్నారన్నారు. నల్లగొండ దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర దేవాదాయశాఖ నుంచి (సీజీఎఫ్) రూ. 50లక్షలు మంజూరు చేసినందుకుగాను ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే కొండగట్టు శ్రీఆంజనేయస్వామివారిని దర్శించుకోవడానికి ముఖ్యమంత్రి రానున్నట్లు రవిశంకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కొడిమ్యాల ఉపసర్పంచి నసీరొద్దీన్, పూడూర్ మాజీ సర్పంచి వి. లింగాగౌడ్, నాయకులు పులి వెంకటేశం, మొగిలిపాలెం రమేష్, మొగిలిపాలెం శ్రీనివాస్, పవన్, రాగి రఘునందన్ అంజయ్యగౌడ్, శుకూర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సరి కొత్త.. ప్రయోజనం



నూతన సంవత్సరంలో పలు మార్పులు, చేర్పులు ● జిల్లాలోని అన్ని వర్గాలకు లబ్ధి

నూతన వసంతంలో తొలి పొద్దు పొడిచింది.. సూర్యకిరణాల వెలుతురులో కొత్త పథకాలు, ప్రయోజనాలు ఇంటింటా చేరాయి. కొత్త ఏడాది అనగానే వ్యక్తిగతంగా ప్రత్యేక లక్ష్యం, అలవాట్లను నిర్ధారించుకొని ముందుకెళ్లడం తెలిసిందే. 2018 సంవత్సరంలో వాటితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నూతన విధానాలు అమల్లోకి వచ్చాయి. నిరంతర విద్యుత్తు, ఎరువుల రాయితీ, ఆధార్ అనుసంధానం కోసం కొత్త పత్రాలు, ఈ కామర్స్ సంస్థలపై మరింత బాధ్యత, రైల్వే ప్రయాణికులపై అంకిత భావం పెంచేందుకు ప్రభుత్వాలు పలు నిర్ణయాలు తీసుకున్నాయి. అవన్నీ జనవరి తోనే ప్రారంభం కావడం విశేషం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో మనకెంతో ప్రయోజనం చేకూరనుంది. జన ప్రయోజనార్థం రూపొందించిన విధి విధానాలు, పథకాలకు జనవరి మాసం చిరునామాగా మారిందని చెప్పవచ్చు.

న్యూస్‌టుడే, కరీంనగర్(గణేశ్‌నగర్)



భోజనం ఆలస్యమైతే.. రాయితీ

రైల్వే ప్రయాణికులకు ఐఆర్‌సీటీసీ కొత్త ఒక డిస్కౌంట్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రయాణికులు ఆర్డర్ చేసిన భోజనం అందివ్వడంలో ఆలస్యమైతే తర్వాత ఇచ్చే ఆర్డర్‌పై రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. క్యాటరింగ్ సంస్థల సేవలు ఆలస్యమైతేనే ఇది వర్తిస్తుందని పేర్కొంది. అయితే రైలు ఆలస్యంగా నడిస్తే రాయితీ లభించదు.. జిల్లా నుంచి నెలకు సుమారు 7,800 మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్లి వస్తుంటారు. ఐఆర్‌సీటీసీ తీసుకున్న నిర్ణయం వీరందరికీ ప్రయోజనకరమే.. అయితే జనవరి మాసంలో ఈ విధానం అమలు చేస్తామని ప్రకటించినా అమలయ్యే రోజు ఏమిటో వెల్లడించలేదు.

నిరంతర విద్యుత్తు

సోమవారం నుంచి నిరంతర విద్యుత్తు సరఫరా ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 24 గంటల విద్యుత్తు సరఫరా జిల్లా రైతులు, పారిశ్రామికవేత్తలకు శుభవార్త.. ఇంత కాలం కోతల కరెంటుతో కష్టాలు పడ్డ రైతన్నకు ఎంతో ఊరటనిచ్చే విషయం. అలాగే గృహావసరాలకు నిరాటంకంగా విద్యుత్ సరఫరాతో పల్లెల్లో హర్షం వ్యక్తం అవుతోంది. సాహసోపేతమైన ప్రభుత్వ నిర్ణయంతో గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలో 3.93 లక్షల ఎకరాల భూములు ఉండగా 1.17 లక్షల మంది రైతులు ఉన్నారు. ఇందులో వ్యవసాయ బావులు, బోరు బావులపై ఆధారపడ్డ రైతులు కరెంటు కోసం పడిగాపులు పడాల్సిన ఆవశ్యకత ఇకపై ఉండబోదని ప్రభుత్వం ప్రకటించింది. నిరంతర విద్యుత్ సరఫరా విధానాన్ని కొత్త సంవత్సరం వస్తూ వస్తూ మోసుకొచ్చి రైతుల్లో ఆనందాన్ని నింపింది.



ఉత్పాదకాల వివరాలు స్పష్టం

ఆధునిక జీవన శైలిలో ఈ కామర్స్ సంస్థల నుంచి కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. డిస్కౌంట్లు, క్యాష్ బ్యాక్ ఆఫర్లతో తమ వినియోగదారులను ఆకట్టుకుంటూ అమ్మకాలను పెంచుకోవడం తెలిసిందే.. అయితే ఆన్‌లైన్ షాపింగ్‌లో పలు మోసాలు జరుగుతున్నాయని.. నాణ్యత లేని వస్తువులను అంటగడుతున్నారని ఆరోపణల నేపథ్యంలో కేంద్రం చర్యలకు ముందుకొచ్చింది. జనవరి 1 నుంచి ఉత్పాదకాల గరిష్ఠ చిల్లర ధర, తయారీ తేదీ, చివరి వాడుక తేదీ, తయారీదారుల చిరునామాను స్పష్టం చేయాలని కేంద్రం ఆదేశించింది. జిల్లాలో అత్యధికులు ఈ కామర్స్ సంస్థల వినియోగదారులున్నారు. సాధారణ రోజుల్లో రోజుకు రూ.8 నుంచి 12 లక్షలు, పండుగ, భారీ ఆఫర్ల ప్రకటనల నేపథ్యంలో రూ.22లక్షల వరకు వస్తువులు డెలివరీ అవుతున్నాయి. ఇకపై ఆర్డర్ చేసిన వస్తువు పూర్తి వివరాలను ఆన్‌లైన్ వినియోగదారులు సరి చూసుకునే సదావకాశం రానే వచ్చింది.

ఆధార్ ఆధారంగా ఎరువుల రాయితీ

ఎరువుల విక్రయాల్లో అక్రమాల అడ్డుకట్టకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇకపై ఈ-పోస్ విధానం ఆధారంగా ఎరువుల లెక్క ఆన్‌లైన్ అవుతోంది. ఈ విషయంలో ఇప్పటికే జిల్లాలోని డీలర్లను సాంకేతికంగా సిద్ధం చేయడం తెలిసిందే.. రైతులకు కావాల్సిన ఎరువులను ఇకపై ఆధార్ నంబరు ఆధారంగా ఈ-పోస్ విధానంలో అందజేస్తోంది. ఎరువుల కోసం వెళ్తే విధిగా ఆధార్ తీసుకెళ్లాల్సి ఉంటుంది. అంటే సోమవారం నుంచి ఎరువుల క్రయవిక్రయాలు అన్నీ ఆన్‌లైన్ విధానంలోనే సాగుతాయి. అంతేకాకుండా ఎరువులపై రాయితీ నూతన విధానం ద్వారా చెల్లించడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో 1.10 లక్షల హెక్టార్లలో యాసంగి పంట సాగవుతుందని అధికారులు చెబుతున్నారు. కొత్త విధానంతో 1.17 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

అటల్ పింఛను కొత్త దరఖాస్తు

ప్రధానమంత్రి అటల్ పింఛను పథకం ఖాతాలకు ఆధార్ అనుసంధానం కోసం కొత్త దరఖాస్తు పత్రాలను వినియోగించాల్సి ఉంది. ఈ మేరకు పింఛను నిధి నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ(పీఎఫ్ఆర్‌డీఏ) స్పష్టం చేసింది. ఆధార్ నెంబరు తెలియజేసేందుకు సంబంధిత ఖాతాదారులు నమోదు చేసుకునేలా మార్పులు చేసిన దరఖాస్తులు కొత్త ఏడాది మొదటి రోజు నుంచి అమలు చేయాలని పీఎఫ్ఆర్‌డీఏ పేర్కొంది. 60 సంవత్సరాల వయసు దాటాక నెలకు రూ.1,000 నుంచి రూ.5వేల వరకు పింఛను పొందడమే ఈ పథకం ఉద్దేశం. దీనికి 18-40 సంవత్సరాల మధ్య వయస్కులు అర్హులు. ఇది అసంఘటిత కార్మికులకు ప్రయోజనం. జిల్లాలో 9,45,051మంది అసంఘటిత కార్మికులున్నారు.



సీఎం కేసీఆర్‌తో డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ వకుళాభరణం

హుజూరాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీసీ కమిషన్ సీనియర్ సభ్యుడు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు కలిశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృష్ణమోహన్‌రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పురుగు మందుతాగి రైతు ఆత్మహత్య

ఓదెల, న్యూస్‌టుడే: పురుగుల మందుతాగి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఓదెల మండలంలో చోటు చేసుకుంది. పొత్కపల్లి పోలీసుల కథనం మేరకు వివరాల్లోకి వెళ్లితే... మండలంలోని రూపునారాయణ పేటకు చెందిన రైతు దుబాసి రమేష్(41)కు వ్యవసాయ భూమి ఉన్నా పంట పెట్టుబడులకు డబ్బులు లేని పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయ పనులు చేయించే పరిస్థితి లేని నేపథ్యంలో స్థానికులతో అవమానానికి గురి కావలసి వస్తుందని మనస్థాపానికి గురై ఆదివారం రాత్రి పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. ఈ మేరకు రమేష్ భార్య మల్లేశ్వరి సోమవారం పొత్కపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.ఓంకార్‌యాదవ్ తెలిపారు. మృతునికి కూతురు, కుమారుడు ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువతి...

మల్లాపూర్, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందుల వల్ల పెళ్లి కావడం లేదని మానసిక వేదనకు గురై సంకోజి మంగ(27) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మల్లాపూర్ ఎస్సై సతీష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మల్లాపూర్ మండల కేంద్రంలో నివాసం ఉంటున్న మంగ కొద్ది సంవత్సరాలుగా పేదరికం వల్ల తనకు వివాహం కావడం లేదని మనస్థాపం చెంది ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

ఉరివేసుకొని వృద్ధుడు...

మల్యాల : మల్యాల మండలం మానాల గ్రామంలో సోమవారం సాయంత్రం పోచంపెల్లి గంగయ్య(65) తన ఇంటికి సమీపంలోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై నీలం రవి తెలిపారు. మతి స్థిమితం సరిగా లేక గతంలోనూ రెండుమూడు సార్లు ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

మనస్తాపానికి గురై ...

పెగడపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మద్దులపల్లి గుట్టమీద చెట్టుకు ఉరేసుకొని అంకమల్ల నర్సయ్య (80) బలవన్మరణం చెందాడు. ఎస్సై జీవన్ కథనం మేరకు... నర్సయ్య భార్య 20 ఏళ్ల కిందట చనిపోయింది. ప్రస్తుతం వృద్ధాప్యంలో ఆయన అనారోగ్య కారణాల వల్ల మనస్తాపానికి గురయ్యాడు. దీంతో మూడు రోజుల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులకు మద్దులపల్లి గుట్టలో చెట్టుకు ఉరేసుకొని కనిపించాడు. కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని గుర్తించారు. మృతుని కొడుకు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.

డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో 251 మంది పట్టివేత

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో 251 మంది మందుబాబులను పట్టుకున్నారు. . వేడుకల్లో అపశ్రుతులు జరగకుండా ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కరీంనగర్ కమిషనరేట్‌లో ప్రత్యేక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా 244 ద్విచక్రవాహనాలు, 7 కార్లను స్వాధీనం చేసుకున్నారు. సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, అతివేగంతో ప్రయాణించడం, రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించిన కేసుల్లో 67 ద్విచక్రవాహనాలను పట్టుకున్నారు. లైసెన్సులు లేకుండా, వాహనాలు నడిపిన 27 మంది మైనర్ బాలురకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి డ్రంకన్‌డ్రైవ్‌లు చేశారు. సీసీ కెమెరాలతో పాటు, ప్రత్యేక వీడియో చిత్రీకరణలు జరిగాయి.

పట్టుబడ్డ కానిస్టేబుల్

పెద్దపల్లి, న్యూస్‌టుడే: పెద్దపల్లిలో ఆదివారం అర్ధరాత్రి నిర్వహించిన ప్రత్యేక డ్రంకన్‌డ్రైవ్ తనిఖీల్లో 17 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. పట్టుబడ్డ వారిలో గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలో పనిచేసే ఒక కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పేలిన సెల్‌ఫోను... తప్పిన ప్రమాదం


కనగర్తి (కొనరావుపేట), న్యూస్‌టుడే: సెల్‌ఫోను పేలటంతో ఓ వ్యక్తి త్రుటిలో ప్రమాదం నుంచి సోమవారం బయటపడ్డాడు. వివరాలలోకి వెళ్లితే... కొనరావుపేట మండలం కనగర్తికి చెందిన అండెం చంద్రారెడ్డి జియో సెల్‌ఫోను వినియోగిస్తున్నారు. చంద్రారెడ్డి మధ్యాహ్నం సమయంలో ఫోను మాట్లాడుతున్న సమయంలో ఒక్కసారిగా పేలింది. ప్రమాదంలో కుడి చేతి వేలుకు గాయాలు కాగా త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు.



పేలిన సెల్‌ఫోను, చూపుతున్న బాధితుడు చంద్రారెడ్డి

గాంధీవిగ్రహం ధ్వంసం

గంభీరావుపేట న్యూస్‌టుడే: మహాత్ముని విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటన గంభీరావుపేట మండలం గజసింగవరంలో వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం.. డిసెంబర్ 31 రాత్రి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేశాడన్నారు. వారు అందించిన సమాచారం మేరకు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.



ఒకవైపు ఒరిగిన గాంధీ విగ్రహం



కరీంనగర్ మార్కెట్‌కు రోజు దిగుమతి ఇలా... (దేశీ రకాలు)

- బత్తాయి: 150 క్వింటాళ్లు
- సపోట : 150 క్వింటాళ్లు
- ఆపిల్ : 300 క్వింటాళ్లు
- దానిమ్మ: 200 క్వింటాళ్లు
- ద్రాక్ష : 100 క్వింటాళ్లు






ఈనాడు, హైదరాబాద్

పండ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. టోకునే కాకుండా చిల్లరగానూ ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు ఎక్కడో ఒక చోట వీటి స్టాళ్లు కన్పిస్తే.. నేడు ఏ గల్లీలో చూసినా పండ్లు విక్రయించే చిల్లర వ్యాపారులు కనిపిస్తున్నారు. ఆరోగ్యంపై స్పృహ పెరగడం వీటి అమ్మకాలు ఊపందుకోవడానికి ఒక కారణం.

దేశవాళితో పాటు విదేశీ రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇవి ఒకప్పుడు పెద్దపెద్ద వాణిజ్య కేంద్రాల్లో కన్పించేవి. ప్రస్తుతం వాటిని దాటి ఇళ్ల ముంగిట తోపుడు బండ్లపైనా దర్శన మిస్తున్నాయి. గతంతో పోల్చితే ధరలు దిగి రావడం ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

ఆరోగ్య 'ఫలం' ప్రాప్తిరస్తు



✦ కరీంనగర్‌లో పెరుగుతున్న వినియోగం ✦ విదేశీ పండ్లపై నగర వాసుల మక్కువ ✦ వాణిజ్య కేంద్రాలను దాటి తోపుడు బండ్లపైనా అమ్మకాలు

అమెరికా స్ట్రాబెర్రీ... న్యూజిలాండ్ కివి... వాషింగ్టన్ ఆపిల్.. కాలిఫోర్నియా ద్రాక్ష.. ఆస్ట్రేలియా లియన్ పియర్.. డ్రాగన్.. ఎడారి దేశాల ఖర్జూరాలు.. ఇలా అనేక రకాల విదేశీ పండ్లు ప్రస్తుతం భాగ్యనగర సందు సందుల్లోనూ దర్శనమిస్తున్నాయి. విదేశీ రకాలైన జామ, బొప్పాయి, హిమాచల్‌ప్రదేశ్, కాశ్మీర్ ఆపిల్, దానిమ్మ, నేల పనస, కర్బూజ తదితర రకాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. అన్ని రకాల రుచులను ఆస్వాదించడానికి భాగ్యనగర వాసులు ఆసక్తి చూపుతున్నారు. కివీ, స్ట్రాబెర్రీ లాంటి విదేశీ రకాలను ఇళ్ల వద్దకు తెచ్చి విక్రయిస్తుండటం విశేషం. ఆరోగ్యవంతులైనా... అనారోగ్యంతో బాధపడే వారైనా పండ్లను తినవచ్చు. కొన్నిటిలో పీచు పదార్థం ఎక్కువ ఉండటం వల్ల మలబద్ధక సమస్య ఉండదు. మరికొన్ని రకాలు అధిక రక్తపోటును నియంత్రిస్తాయి. అధిక బరువుతో ఇబ్బంది పడే వారు పండ్లను తీసుకోవడం వల్ల బరువును తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.



భారీగా పెరిగిన దిగుమతులు..

ఇటీవల నగరంలో విదేశీ స్వదేశీ రకాల పండ్ల దిగుమతులు భారీగా పెరిగాయని కొత్తపేట పండ్ల మార్కెట్ వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సీజన్‌లో కేవలం భాగ్యనగరంలో 12 వేల టన్నుల వరకు అన్ని రకాల వినియోగం ఉంటోంది. నగరం నుంచి ఇతర ప్రాంతాలకు అదే మొత్తంలో వినియోగం అవుతున్నాయి. ఇటీవల విదేశీ ఫలాలకు డిమాండ్ పెరుగుతున్నా.. దేశవాళీ రకాలకు కూడా ఎక్కువ ఆదరణ లభిస్తోంది. విదేశీ రకాల కంటే ధర అందుబాటులో ఉండటంతో అన్ని వర్గాల వారు తినగలుగుతున్నారు. ఈ కాలంలో ఎక్కువగా వచ్చే ఆపిల్, ద్రాక్ష, బత్తాయి. నేలపనస, బొప్పాయి, జామ తదితర రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ప్రస్తుతం వివిధ రకాల విదేశీ పండ్లు 8-12 వేల పెట్టెలు మార్కెట్‌కు దిగుమతి అవుతున్నాయి. గతంలో ఈ సంఖ్య 4-5 వేల పెట్టెలే. ధరలు తగ్గడం వల్ల మధ్య, దిగువ తరగతి వారు కొనుగోలు చేస్తున్నారు. ఒకటి రెండేళ్ల కిందట ఒక్కో కివీ పండు రూ. 40 వరకు ధర పలికేది. నేడు అది రూ. 10-12లోపే లభిస్తోంది. డ్రాగన్ పండు ఒక్కొక్కటి రూ. 120 వరకు విక్రయించే వారు. నేడు రూ. 50-60లోపే అమ్ముతున్నారు. గ్రీన్ ఆపిల్ కేజీ రూ. 350 నుంచి తగ్గి నేడు రూ. 200లోపే లభిస్తున్నాయి.

ఎక్కడ నుంచి వస్తున్నాయంటే..

చైతన్యపురి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అతి పెద్దదైన గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ విదేశీ పండ్లకు పెట్టింది పేరు. నెదర్‌లాండ్స్ యూఎస్, చైనా, కెనడా, ఆస్ట్రేలియాలకు చెందిన వివిధ రకాలను ఇక్కడ హోల్‌సేల్ ధరలకు కొనుగోలు చేసి రిటైల్ వ్యాపారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు.



- **గ్రీన్ ఆపిల్..** దీనికి ఇటీవల ఆదరణ పెరిగింది. నెదర్‌లాండ్స్, కెనడా, చైనా నుంచి ఇక్కడి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. నెలకు 10 వేల పెట్టెలు ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్నారు. సిమ్లా నుంచి కూడా గ్రీన్ ఆపిల్ వస్తుంది



- **ఆపిల్..** ప్రధానంగా కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌ల నుంచి ఎక్కువగా వచ్చే ఆపిల్‌తో పాటు యూఎస్, చైనాకు చెందినవి కూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి. స్వదేశీ, విదేశీ రకాల ధరల్లో కొంత వ్యత్యాసం ఉంటుంది. కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లకు చెందిన ఆపిల్ పెట్టె (60-100 పండ్లు) సీజన్‌లో ధర రూ. 1200 నుంచి 2వేల వరకు ఉంటే విదేశీ రకాల పెట్టె రూ. 3వేల వరకు అమ్ముడుపోతోంది.



- **కివి..** యూఎస్, కెనడా, నెదర్‌లాండ్స్ ప్రాంతాల నుంచి వచ్చే కివి పండ్లకు గిరాకీ బాగా ఉంటోంది. 15 కిలోల పెట్టె ధర రూ. 1000 వరకు పలుకుతోంది.



- **పియర్స్‌లో ఆకుపచ్చ, ఎరుపు రకాలు..** వీటిలో విదేశీ రకం కెనడా నుంచి దిగుమతి అవుతున్నాయి. స్వదేశీ రకం సిమ్లా నుంచి ఎక్కువగా వస్తున్నాయి. ఆకుపచ్చ, ఎరుపు రకాల్లో ఇవి ఆకట్టుకుంటున్నాయి. ఈ రెండింటికి ఆదరణ ఉంది. 32 పండ్లు ఉండే పెట్టె విదేశీ రకం అయితే రూ. 2వేలు, స్వదేశీ రకం రూ. 15 వందల వరకు అమ్ముడుపోతున్నాయి.



- **సంత్రాలు..** కెనడా, చైనా, నెదర్‌లాండ్స్ నుంచి వస్తున్నాయి. ఈ రకాలు ఎక్కువగా జూస్‌కు వినియోగిస్తారు. విదేశీ కావడంతో ధర ఎక్కువే 10 కిలోల పెట్టె ధర రూ. 2వేల వరకు ఉంది. దేశవాళీ రకాలు మహారాష్ట్ర, కర్నాటక నుంచి వస్తాయి. ధర విదేశీ రకంతో పోలిస్తే సగాని కంటే తక్కువే.



పోషకాలు.. ఔషధ గుణాల సమ్మేళనం...

ప్రతి పండు పోషకాల సమ్మేళనమే. ఆయా సీజన్‌లో వచ్చే ఫలాలను తినడం ఎంతో మేలని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల పండ్లు రోగాలను నయం చేస్తాయి. అధిక రక్తపోటు, అల్జీమర్స్ లాంటి జబ్బులకు ఔషధాలుగా పనిచేస్తాయని చెబుతున్నారు.



- విటమిన్ సి, కె., రకరకాల పోషకాలతో నిండిన దానిమ్మ, జామ వంటి సీజనల్ పండ్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.
- జామపండులోని పీచు పదార్థం వల్ల మలబద్ధకం ఉత్పన్నం కాదు. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. ఇది శరీర బరువును నియంత్రిస్తుంది. ఈ పండును తీసుకోవడం కడుపు నిండిన భావన కలుగుతుంది. సరైన పోషకాలు అందుతాయి. దీంతో ఇతర ఆహారం తక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య తగ్గుతుంది. ఏ విటమిన్ ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



- దానిమ్మలో పొటాషియం, ఏ, సి, బి6 విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రొమ్ము, ప్రొస్టేట్ ఇతర కేన్సర్లు రాకుండా నివారిస్తాయి. గర్భిణులు దానిమ్మ పండ్లు తీసుకుంటే శిశువు ఎదుగుదలకు ఉపకరిస్తుంది. కాలేయ సమస్యలు నివారిస్తుంది. దానిమ్మ వివిధ రకాల అలెర్జీలను నియంత్రణలో ఉంచుతుంది.
- నేరేడు పండులో కాల్షియం, ఐరన్, పొటాషియం, విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెంచడటంతోపాటు కళ్లు, చర్మ సౌందర్యానికి మంచివి. శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెంచడానికి ఇవి దోహదం చేస్తాయని అధ్యయనంలో తేలింది. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి నేరేడు పండ్లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.
- బొప్పాయిలో ఉండే పీచు పదార్థం చెడు కొలెస్ట్రాల్‌తో పాటు పెద్దపేగు కేన్సర్ ముప్పును తప్పిస్తుంది. వీటిలో సి, ఎ విటమిన్లు ఉంటాయి. ఇందులో ఉండే బీటా కెరోటిన్ వ్యాధి నిరోధక శక్తిని ఇనుమడింపజేస్తుంది. కంటి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.
- అన్ని ఫలాల కంటే చౌక అరటి పండు. దీనిలో తక్షణం శక్తిని ఇచ్చే గుణం ఉంటుంది. కాలంతో పని లేకుండా అన్ని సీజన్లలో ఇవి దొరుకుతాయి. యాంటీ ఆక్సిడెంట్లుతోపాటు విటమిన్లు, మినరళ్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల అరటి పండులో 90 కాలరీల శక్తి, 10 గ్రాముల పీచు, 12 గ్రాముల చక్కెర లభిస్తుంది. జీవక్రియలకు ఉపయోగపడే పోషకాలతోపాటు కాల్షియం, ఐరన్ ఉంటుంది. రక్తపోటును నియంత్రించి గుండె పనితీరును మెరుగు పరుస్తుంది.



ఏటేటా విక్రయాలు పెరుగుతున్నాయి

- నిమ్మకాయల పాషా, వ్యాపారి, కరీంనగర్



రెండేళ్ల కిందటితో పోల్చితే విక్రయాలు విపరీతంగా పెరిగాయి. ప్రజలు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు యువత పండ్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఎక్కువగా ఆపిల్, దానిమ్మ, ఆరటిపండ్ల విక్రయాలు జరుగుతున్నాయి.

ఒక్కో పండుకు ఒక్కో ప్రత్యేకత

- వీరభద్రం, పండ్ల వ్యాపారి, కరీంనగర్



పండ్లలో ఒక్కో పండుకు ఒక్కో ప్రత్యేకత ఉండటంతో పండ్లను సమపాళ్లలో కొనుగోలు చేస్తున్నారు. వినియోగదారుల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. దానిమ్మ, బత్తాయి, ఆపిల్, బొప్పాయి వంటి పండ్లలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉండటంతో అవే ఎక్కువగా విక్రయిస్తున్నాం.. వ్యాయామం చేసేవారు ఆరటి పండ్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, కరీంనగర్ కలెక్టరేట్

విదేశీ పండ్లలో.. పోషకాలు భలే...

- **కివి:** ద్రాక్షలాగానే ఇది తీగకు వేలాడే పంట. పులుపు తీపి కలిగిన రుచి ఉంటుంది. విటమిన్ సి, కె, ఇ అధికంగా ఉంటాయి. ఔషధ గుణం సంపన్నం.
- **ప్లమ్:** చూడటానికి చిన్న ఆపిల్, చిన్న సైజు టమాటాలా కనిపిస్తుంది. పెద్ద రేగు పండు సైజులో ఉంటుంది. ఇందులో క్యాల్షియం, సి, బి విటమిన్లు, మెగ్నీషియంతోపాటు ఇతర పోషకాలు ఈ పండులో మెండుగా ఉంటాయి. ఫైబర్ వల్ల జీర్ణశక్తి పెంచుతుంది.
- **డ్రాగన్:** క్యాబేజీ సైజులో పైకి గులాబి రంగులో ఉండే ఈ పండుకు దళసరి తొక్క ఉంటుంది. లోపల ఎక్కువగా తెలుపు, కొన్ని ఎరుపు రంగులో కనిపిస్తాయి. చిన్న గింజలు ఉంటాయి. విటమిన్ సి, ఫాస్ఫరస్, కాల్షియం, ఫైబర్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. వ్యాధి నిరోధక శక్తితోపాటు కేన్సర్లను నియంత్రిస్తుంది.
- **చెర్రీ:** ఇవి నగరానికి అధికంగా దిగుమతి అవుతుంటాయి. ఇందులో కార్బొహైడ్రేట్లు, షుగర్స్, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి.
- **స్ట్రాబెర్రీ:** విదేశాలతోపాటు మన వద్ద కూడా ఇది పండుతుంది. ఇందులోనూ విటమిన్ సి, కాల్షియం అధిక స్థాయిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి.

మైనపు పూత, కార్బైడ్‌లతో జాగ్రత్త...

చాలా విదేశీ పండ్లను విదేశాల నుంచి రప్పిస్తున్నారు. ఆపిల్‌ను పలు దేశాల నుంచి నేరుగా ముంబయి నౌకాశ్రయానికి దిగుమతి చేస్తున్నారు. అక్కడ శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసి దేశంలోని ఇతర నగరాలకు పంపుతున్నారు. అమెరికా నుంచి ఆపిల్స్ హైదరాబాద్ మార్కెట్‌కు రావాలంటే తక్కువలో తక్కువ 40 రోజులు పడుతుంది. ఈ నేపథ్యంలో తాజాదనం కాపాడడానికి మైనం(వ్యాక్స్) పూత పూస్తున్నారు. ఇది మరీ ఎక్కువైతే అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొక్క తీయకుండా నేరుగా తినే ఏ పండ్లు అయినా సరే బాగా శుభ్రం చేసిన తర్వాత తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. నల్లా నుంచి ధారగా పడుతున్న నీటి కింద ఉంచి బాగా కడిగితే మైనపు పూతతోపాటు రసాయన అవశేషాలు లేకుండా చేసుకోవచ్చు. విదేశాల నుంచి వస్తున్న పండ్లను కొని తినాలంటే దుకాణం నుంచి తెచ్చాక తినే వరకు చాలా భద్రంగా కాపాడాలి. 2 డిగ్రీల ఉష్ణోగ్రత లోపు నిల్వ చేయాలి. ఏ మాత్రం ఆలస్యమైనా వాటిపై ఉన్న మైనపు పూత కరిగి త్వరగా పాడయ్యేందుకు ఆస్కారం ఉంది. మామిడి పండ్ల సీజన్‌లో వాటిని ఎక్కువగా మగ్గించడానికి కార్బైడ్ వినియోగిస్తుంటారు. శరీర అవయవాలను ఇది తీవ్రంగా దెబ్బ తీస్తుంది. అయితే ప్రస్తుత రకాల్లో దీనిని వినియోగించడం తక్కువ. మైనపు పూత విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి.

ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి...

- పండ్లలో సహజంగానే ఫ్యాట్, సోడియం, కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ అసలు ఉండదు. అతి ప్రధానమైన పోషకాలు లభిస్తాయి. వివిధ రోగాలతో బాధపడే వారికి పండ్లు తినాలని వైద్యులు సూచిస్తుంటారు.
- అరటి పండ్లు, కమలాల్లో పొటాషియం అధిక స్థాయిలో లభ్యమవుతుంది. ఇది ఎక్కువగా ఉన్నవి తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.
- పండ్లలోని పీచు పదార్థాల వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాణాలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె జబ్బుల బారిన పడే ముప్పు తగ్గుతుంది. జీర్ణక్రియకు సహాయపడి మలబద్ధకం రాదు.
- సి విటమిన్ శరీరంలోని కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. గాయాలు తొందరగా మానేలా చేస్తుంది. దంతాలను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

గడ్డిఅన్నారం మార్కెట్ కళకళ...

గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌కు వివిధ రాష్ట్రాల నుంచి రకరకాల పండ్లు విక్రయానికి తేవడంతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విరివిగా వస్తాయి. ఆపిల్, బత్తాయి, సంత్రా, దానిమ్మ, జామ, సపోట, పైనాపిల్, ద్రాక్ష దిగుమతి అవుతున్నాయి. మహారాజ రకం ఆపిల్‌పై ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. దానిమ్మలో గణేష్, బేదా రెండు రకాలు వినియోగదారులను ఆకట్టుకుంటాయి. ఇప్పుడిప్పుడే ద్రాక్ష పంట చేతికందడంతో మార్కెట్‌కు వస్తోంది. గింజ లేని ద్రాక్షకు మంచి డిమాండ్ ఉంది. ఇది హోల్‌సేల్ కావడంతో వినియోగదారులకు నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం ఇక్కడ లేదు. నలుగురు కలిసి వారికి కావాల్సిన పండ్ల రకాలు ఒకటి రెండు పెట్టెల చొప్పున కొనుగోలు చేసుకుని విడివిడిగా పంచుకుంటారు.

అలర్జీలు ఉంటే.. 'అవి' తినొద్దు

-డాక్టర్ రమణప్రసాద్, శ్వాసకోశ వ్యాధి నిపుణులు, కిమ్స్



సాధారణ జలుబు నుంచి కాపాడుకోవడానికి నిమ్మజాతి పండ్లు నిమ్మకాయ, బత్తాయి, ఆరెంజ్, ఉసిరి కాయ మంచిది. వీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటీస్, అలర్జిక్ బ్రాంకైటిస్, ఆస్తమా ఉన్న వారు వీటిని తీసుకుంటే మాత్రం కొందరిలో సమస్య పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి శ్వాసకోశ అలర్జీలు ఉన్నవాళ్లు ఈ రకాల పండ్లకు దూరంగా ఉండటమే మంచిది. కొందరు అప్పటి వరకు మంచిగా ఉన్నా సరే... ఈ రకాల పండ్లు తిన్నా, జ్యూస్ తాగినా.. కొంత సేపటికి ఒక్కసారిగా గొంతులో నస, దగ్గు, జలుబు, ముక్కు కారడం తదితర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇలాంటి వారు వాటి జోలికి వెళ్లకుండా ఉండటమే మేలు. సీతాఫలం కూడా ఆస్తమా ఉన్నవారిలో సమస్యను ఎక్కువ చేస్తుంది. సాధారణంగా ఆపిల్, బొప్పాయి, సపోటా, దానిమ్మ పండ్లు అలర్జీలకు గురి చేయవు. ఇవి తినవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో పండ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా శుభ్రంగా కడిగి తీసుకోవాలి. సిట్రస్ అధికంగా ఉండే వాటిని ఖాళీ కడుపుతో తింటే ఎసిడిటీ పెరిగి ఆస్తమా తీవ్రతకు కారణమవుతుంది. బెర్రీ పండ్లు కూడా అలర్జీలకు కారణమవుతాయి.

కిడ్నీ రోగులు వీటికి దూరంగా ఉండాల్సిందే..

-డాక్టర్ శ్రీభూషణ్‌రాజు, సీనియర్ నెఫ్రాలజిస్టు, నిమ్స్



కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ఆపిల్, బొప్పాయి తప్ప అన్ని రకాల పండ్లకు దూరంగా ఉండటమే మేలు. ఎందుకంటే పండ్లలో పొటాషియం శాతం ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో ఇది అవసరం. అదే కిడ్నీ వ్యాధి ఉన్నవారిలో పొటాషియంను మూత్ర పిండాలు వడ పోయలేవు. ఫలితంగా రక్తంలో పేరుకు పోతుంది. దీంతో గుండె పనితీరుపై ప్రభావం పడుతుంది. పుచ్చకాయ, దానిమ్మ, అరటి, మామిడి పండ్లు, సపోటాల్లో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. వీటికి దూరంగా ఉండాలి. అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఎక్కువ పండ్లు తీసుకోవాలి. కాల్షియం, పొటాషియం ఉన్నవి తీసుకోవడం వల్ల రక్త నాళాలు బాగా పనిచేస్తాయి. 5-10 శాతం బీపీ తగ్గించుకోవచ్చు. నిత్యం వ్యాయామం, పండ్లు తీసుకోవడం వల్ల బీపీని నియంత్రణలో పెట్టుకోవచ్చు. మధుమేహం ఉన్నవాళ్లు అన్ని రకాల పండ్లు మితంగా తినొచ్చు. అయితే భోజనంతో పాటు తినకూడదు. భోజనంలో చాలా కేలరీలు ఉంటాయి. శరీరంలో సుగర్ స్థాయి పెంచుతాయి. స్నాక్స్, అల్పాహారం సమయంలో వీటిని తీసుకోవాలి. ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోకూడదు.

కందుల కొనుగోలుకు కసరత్తు

● ఉమ్మడి జిల్లాలో 6 కేంద్రాల ఏర్పాటు ● 1.40లక్షల క్వింటాళ్ల సేకరణే లక్ష్యం ● ఈ నెల రెండోవారం నుంచి కొనుగోలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్‌ : అపరాల కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యాపారుల ఆగడాలకు చెక్‌ పెట్టేందుకు ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లావారీగా కొనుగోళ్లు చేపట్టేందుకు మార్క్‌ఫెడ్‌ కార్యాచరణకు సిద్ధమవుతోంది. దళారుల ప్రవేశం లేకుండా ఆన్‌లైన్‌ ద్వారా కొనుగోళ్లు చేయాలని నిర్ణయించగా తదనుగుణంగా చర్యలు చేపడుతోంది. ఉమ్మడి జిల్లాలో కంది ప్రధానంగా సాగవుతుండగా మిగతా అపరాలు అంతంతే. ఈ నేపథ్యంలో కందులు కొనుగోలు చేసేలా చర్యలు చేపడుతున్నారు. కందులకు ప్రభుత్వ మద్దతు ధర రూ.5050 కాగా వ్యవసాయ మార్కెట్‌ యార్డుల్లో కొనుగోలు చేయనున్నారు. గత అనుభవాల క్రమంలో దిద్దుబాటు చర్యలు చేపడుతుండగా డీసీఎంఎస్‌, మార్క్‌ఫెడ్‌ నేతృత్వంలో ఉమ్మడి జిల్లాలో 6 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పంట చేతికి వస్తుండగా రెండోవారంలో కొనుగోలు చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇది పరిస్థితి : ఉమ్మడి కరీంనగర్‌ జిల్లాలో సాధారణంగా 25 వేల హెక్టార్ల వరకు కందిని సాగు చేస్తారు. కాగా ఈ ఏడాది 20,070 హెక్టార్లలో సాగు చేశారు. దాదాపు 2 లక్షల క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. గత ఏడాది పత్తికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ భారీగా ప్రచారం చేసింది. స్పందించిన రైతాంగం కంది సాగుపై మొగ్గుచూపిన అశించిన సమయంలో ఆదరణ లేక దళారుల చేతిలో మోసపోయారు. దిగుబడి పెరగడంతో రైతులకు సరైన ధర రాలేదు. కరీంనగర్‌, జగిత్యాల వంటి ప్రాంతాల్లో సకాలంలో కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో కొంత నష్టం జరిగింది. ఈ ఏడాది పత్తివైపు మొగ్గుచూపారు. కంది సాగు గతేడాది కన్నా తగ్గింది.

ఈ ఏడాది సాగు ఎలా..!

జిల్లా	సాధారణ విస్తీర్ణం	సాగైన విస్తీర్ణం
కరీంనగర్‌	10001	7000
రాజన్నసిరిసిల్ల	8000	5500
జగిత్యాల	12000	8000



వెక్కిరిస్తోన్న సిబ్బంది కొరత : ఈనెల రెండోవారంలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. విధులు నిర్వర్తించేందుకు కావాల్సినంత మంది సిబ్బంది లేరు. కనుక ఇబ్బందులు ఎదురవుతాయని భావించి సహకార సంఘాల సహకారం కోరారు. కొన్ని కేంద్రాలు నిర్వహణ పీఏసీఎస్‌లకు అప్పగించాలని నిర్ణయించారు. ఇప్పటికే ధాన్యం సేకరణలో సంఘాలకు అనుభవముంది. దీంతో వారికి నాలుగు కేంద్రాల్లో కందుల కొనుగోలు బాధ్యత అప్పగించనున్నారు. కొనుగోళ్లు అన్ని మార్కెట్‌ యార్డుల్లో నిర్వహిస్తారు. కందుల కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నామని మార్క్‌ఫెడ్‌ డీఎం శ్యామ్‌ వివరించారు.

కొనుగోలు కేంద్రం	కొనుగోలు చేసే ఏజెన్సీ
కరీంనగర్‌	డీసీఎంఎస్‌
గంగాధర	డీసీఎంఎస్‌
జగిత్యాల	మార్క్‌ఫెడ్‌
కోరుట్ల	పీఏసీఎస్‌
రాజన్నసిరిసిల్ల	మార్క్‌ఫెడ్‌
రుద్రంగి	డీసీఎంఎస్‌



మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

ఐక్యతతో ముందుకుసాగితే అభివృద్ధి : సీపీ

కరీంనగర్‌ నేరవార్తలు, న్యూస్‌టుడే : సమాజంలోని ప్రజలు సోదరభావంతో ఐక్యంగా ముందుకుసాగితే అభివృద్ధి పరుగులు పెడుతుందని కరీంనగర్‌ పోలీస్‌ కమిషనర్‌ వి.బి కమలాసన్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలుగకుండా మతసామరస్యం ఉన్న ప్రాంతం అభివృద్ధిలో ముందుంటుందని పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కమిషనరేట్‌ కేంద్రంలో శాంతి, సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్‌ వి.బి కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్‌లో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శాంతి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మతాలకు సంబంధించి ఎలాంటి చిన్న సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గొడవలు తలెత్తే సమయంలో మత పెద్దలు అక్కడకు చేరుకుని తమవంతు పాత్రను పోషించాలని సూచించారు. శాంతికమిటీ సభ్యులు నూతనోత్సాహంతో ముందుకుసాగడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు ఎస్‌.శ్రీనివాస్‌, పి.సంజీవ్‌కుమార్‌, ఏసీపీలు పి.వెంకటరమణ, టి.ఉషారాణి, టి.కృపాకర్‌, శ్రీనివాస్‌, శాంతి కమిటీ సభ్యులు మహమూద్‌, ఘన్‌శ్యాం ఓజా, జనార్దన్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నిరంజనాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీమ్‌ కోరేగావ్‌ విజయదినోత్సవం

తెలంగాణచౌక్‌, న్యూస్‌టుడే : మహారాష్ట్రలో పీష్వాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా యుద్ధం చేసి విజయం సాధించిన సందర్భంగా పురస్కరించుకొని సోమవారం కరీంనగర్‌లో పలు సంఘాల ఆధ్వర్యంలో భీమ్‌ కోరేగావ్‌ విజయ దినోత్సవాన్ని నిర్వహించారు. కోరేగాం గ్రామంలో జరిగిన యుద్ధంలో మరణించిన మహర్‌ సైనికులను నివాళులు అర్పించారు. మాలమహానాడు ఆధ్వర్యంలో కోర్టుచౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో సీనియర్‌ దళిత్‌, ముస్లిం యునైటెడ్‌ ఫెడరేషన్‌ అధ్యక్షుడు మెండి చంద్రశేఖర్‌, మహనాడు అధ్యక్షుడు మేడి అంజయ్య, బొగ్గుల మల్లేశం అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు జి.శ్రీనివాస్‌, యం.రాజవీరు, జి.స్వామి, యం.మహేష్‌, నర్సింగారావు, జి.భూషణ్‌రావు, జి.శంకర్‌, ఎ.విజయ, సందీప్‌ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ మాలసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో మహర్‌ సైనికుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దామెర సత్యం, డి.రవీందర్‌, యం.రాజేందర్‌ తదితరులు పాల్గొన్నారు. జై తెలంగాణ మాల మహనాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లాల కనకరాజు ఆధ్వర్యంలో మహర్‌ సైనికులకు నివాళులు అర్పించారు. దళిత్‌, ముస్లిం యునైటెడ్‌ ఫెడరేషన్‌ అధ్యక్షుడు మెండి చంద్రశేఖర్‌ ఆధ్వర్యంలో భీమ్‌ కోరేగాం విజయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్‌ కోసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వసీం అహ్మద్‌, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

డాక్టర్‌ విశ్వనాథ్‌రావు ఇక లేరు

● బోన్‌ క్యాన్సర్‌తో అమెరికాలో మృతి ● రేపు కాజీపేటకు భౌతికకాయం

హుజూరాబాద్‌ గ్రామీణం, కాజీపేట టౌన్‌, న్యూస్‌టుడే: స్నేహశీలి నిరాడంబరుడు డాక్టర్‌ వడితెల విశ్వనాథరావు(75) ఇక లేరు. కాలర్‌ బోన్‌ క్యాన్సర్‌తో బాధపడుతూ అమెరికాలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు మృతి చెందారు. వైద్య సేవలతో నగర ప్రజలకు సుపరిచితుడు. తాను పుట్టిన 27 రోజులకే తండ్రి టైఫాయిడ్‌తో అకాల మరణం పొందడంతో పట్టుదలతో చదివి వైద్యుడయ్యారు. చిరునవ్వుతో పలకరించే డాక్టర్‌ విశ్వనాథరావు మిగిలిన వైద్యులకు స్ఫూర్తిగా నిలిచారు. గ్రామీణులకు వైద్యసేవలందించాలనే లక్ష్యంతో నల్లబెల్లి క్రాస్‌ కాజీపేటలో మొట్ట మొదటి నర్సింగ్‌హోంను స్థాపించారు. మూడు తరాల ప్రజలకు వైద్య సేవలందించిన ఘనత ఆయన కుంది. మరో వైపు హిందూ ధర్మాన్ని కాపాడటానికి తన సమయాన్ని వెచ్చిస్తూ ఆలయాల నిర్మాణానికి కృషి చేశారు.

స్వస్థలం హుజూరాబాద్‌ సింగాపురం..

డాక్టర్‌ విశ్వనాథరావు స్వస్థలం హుజూరాబాద్‌ సమీపంలోని సింగాపురం. ముగ్గురు అన్నదమ్ములు. ఇద్దరు అక్కల్లో ఆఖరువాడు విశ్వనాథరావు. పెద్దన్నయ్య వడితెల రాజేశ్వర్‌రావు, రెండో అన్నయ్య ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు కెప్టెన్‌ లక్ష్మీకాంతరావు. ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం వరంగల్‌ కాకతీయ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్‌ పూర్తి చేసి పూర్తికాలం వైద్యసేవలోనే కొనసాగారు. ఆయన సతీమణి డాక్టర్‌ సులోచన కాకతీయ విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్ర ఆచార్యులుగా పనిచేశారు. కుమారు డాక్టర్‌ పవన్‌కుమార్‌ జిల్లాలో రేడియోలాజిస్టుగా పని చేస్తుండగా, కూతురు డాక్టర్‌ లలిత అమెరికాలో వైద్యురాలిగా పని చేస్తోంది. విశ్వనాథరావు దివంగత ప్రధాని పీవీ.నరసింహారావు(బావమరిది) దగ్గర బంధువుగా, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్‌ లక్ష్మీకాంతరావుకు సోదరుడు అనే విషయం చాలా మందికి తెలియదు. పీవీ నరసింహారావు, రాష్ట్ర, కేంద్ర మంత్రివర్గంలో పనిచేసిన కాలంలో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్‌ ఇంట్లో కొద్దిసేపు ఉండి వెళ్లేవారు.



దేవాలయ నిర్మాణంలో స్వామీజీతో పునాది వేస్తూ..

న్నారు. రాజకీయ వైషమ్యం లేని వ్యక్తి కావడంతో జిల్లా అభివృద్ధికి మంత్రులు, కలెక్టర్లు ఆయన సలహాలు తీసుకునేవారు. బ్రాహ్మణ సమావేశాలు ఎక్కువగా కాజీపేటలోని డాక్టర్‌ విశ్వనాథరావు గృహంలోనే జరిగేవి. జిల్లాకు ఏ హిందూ పీఠాధిపతి వచ్చినా డాక్టర్‌ను కలిసి వారింట్లో విడిది చేస్తుంటారు.



సోదరుడు కెప్టెన్‌ లక్ష్మీకాంత్‌రావు, రాజేశ్వర్‌రావుతో..

గణేష్‌ ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా..

ఏటా వరంగల్‌ నగరంలో నిర్వహించే గణేష్‌ ఉత్సవాలకు ప్రభుత్వం యంత్రాంగం డాక్టర్‌ విశ్వనాథరావును కన్వీనర్‌గా నియమించేది. ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లు వంటి విషయాలపై డాక్టర్‌ సేవలు ప్రభుత్వం తీసుకునేది. విశ్వహిందూ పరిషత్‌ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. బ్రాహ్మణ సంఘం ముఖ్య సలహాదారునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేస్తు

సెప్టెంబరులో అమెరికాకు..

2017 సెప్టెంబరులో కాలర్‌ బోన్‌పై చిన్న కంతి ఏర్పడింది. వెంటనే హైదరాబాద్‌, ఇండో అమెరికా క్యాన్సర్‌ ఆసుపత్రిలో పరీక్షలు చేయించగా క్యాన్సర్‌గా నిర్ధారించారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో సైతం వైద్య చికిత్సకు వెళ్లారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం అమెరికా వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. విశ్వనాథరావు అకాల మరణంతో తెలిసిన వారు తీవ్ర విషాదానికి గురయ్యారు. మరణవార్త తెలిసిన వెంటనే హుజూరాబాద్‌ ఎమ్మెల్యే వడితెల సతీష్‌బాబు (విశ్వనాథరావు అన్న కుమారుడు) కాజీపేటకు చేరుకొని కుమారుడు డాక్టర్‌ పవన్‌కుమార్‌ను ఓదార్చారు. అమెరికా నుంచి భౌతికకాయాన్ని బుధవారం కాజీపేటకు తీసుకురానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

యువకుడిపై క్రికెట్‌ బ్యాట్‌తో దాడి

పరిస్థితి విషమం

గోదావరిఖని, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న క్రమంలో ఓ యువకునిపై క్రికెట్‌ బ్యాట్‌తో దాడి చేసి, తీవ్రంగా గాయపరిచిన సంఘటన గోదావరిఖని హన్మాన్‌నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు హన్మాన్‌నగర్‌లోని వీధిలో డీజే సౌండ్స్‌తో సంబరాలు జరుపుకుంటున్న క్రమంలో మల్లికార్జున్‌నగర్‌కు చెందిన ఇరుగు రాళ్ల సతీష్‌(21) అక్కడికి వెళ్లి కూర్చున్నాడు. అక్కడున్న బొమ్మక సందీప్‌, నీలం రాజేందర్‌ ఎందుకు ఇక్కడికి వచ్చావంటూ ప్రశ్నించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన సతీష్‌ వారిపై దాడికి దిగాడు. సందీప్‌, రాజేందర్‌లు సమీపంలో ఉన్న క్రికెట్‌ బ్యాట్‌తో అతని తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, హైదరాబాద్‌ నిమ్స్‌కు తరలించినట్లు గోదావరిఖని ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు. బాధితుని బాబాయ్‌ ఆర్నెకొండ వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సందీప్‌, రాజేందర్‌లపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

డీజీపీ వీడియో కాన్ఫరెన్స్‌

కరీంనగర్‌ నేరవార్తలు : తెలంగాణ పోలీస్‌ యాప్‌ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి సోమవారం పోలీస్‌ కమిషనర్లు, వివిధ జిల్లాల ఎస్పీలు, పలువురు పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ నిర్వహించారు. తెలంగాణ పోలీస్‌యాప్‌ వినియోగించే విధానంపై పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. కార్యక్రమంలో కరీంనగర్‌ రేంజ్‌ డీఐజీ పి.ప్రమోద్‌కుమార్‌, పోలీస్‌ కమిషనర్‌ వి.బి కమలాసన్‌రెడ్డి, అదనపు డీసీపీలు ఎస్‌.శ్రీనివాస్‌, పి.సంజీవ్‌కుమార్‌, ఏసీపీలు పి.వెంకటరమణ, టి.ఉషారాణి, శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.


బౌల్డ్: ట్రినిటి, వికాస్ డిగ్రీ కళాశాల


బౌల్డ్: మథర్‌థెరిసా, వాగేశ్వరీ


చైతన్య ఇంజినీరింగ్, అరుణోదయ కోరుట్ల


మిస్‌ఫీల్డ్: కిట్స్, హంసవాహిని

నవ వసంతం.. క్రీడా సంబరం

ఉత్సాహంగా స్ప్రైట్ ఈసీసీ కప్-2017

కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : క్రికెట్ వీరులు విజేతగా నిలిచేందుకు శక్తికి మంచి శ్రమిస్తున్నారు. పోటా..పోటీగా తలపడుతూ పలు సీనియర్ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. నారాయణ విద్యాసంస్థల సహకారంతో 'ఈనాడు' స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు ఉత్సహంగా సాగుతన్నాయి. టోర్నీ జిల్లా స్పాన్సర్‌గా ట్రినిటి విద్యా సంస్థలు వ్యవహరిస్తోంది. సోమవారం గౌరిశెట్టి వెంకటయ్య మెమోరియల్(ఎస్సారార్) క్రీడా మైదానంలో పోటీల్లో తలపడుతూ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు.

యువత జోరు : యువ క్రికెటర్లు ఫోర్లు, సిక్స్‌లతో పీల్డర్లను మైదానం చుట్టూ పరుగెత్తిస్తున్నారు. సోమవారం జరిగిన పోటీల్లో తొలుత బ్యాటింగ్ చేసిన వికాస్ డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ట్రినిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సైన్స్ కరీంనగర్ జట్టు నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది. శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కరీంనగర్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. ఇందులో అజయ్‌రెడ్డి 45 పరుగులు చేశాడు. తరువాత బ్యాటింగ్ చేసిన శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కోరుట్ల జట్టు 9 ఓవర్లలోనే 2 వికెట్లు నష్టానికి లక్ష్యం పూర్తిచేసి 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇందులో అస్లాం అనేక క్రీడాకారుడు 41 పరుగులు చేశాడు. ప్రతిమా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కరీంనగర్ తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 59 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల కరీంనగర్ జట్టు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి 47 పరుగులు మాత్రమే చేసింది. ప్రతిమా జట్టు 13 పరుగుల తేడాతో గెలుపొందింది. వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కరీంనగర్ జట్టుపై నిగమ ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి జట్టు గెలుపొందింది. వాగేశ్వరీ ఫార్మా స్యూటికల్ సైన్స్ కరీంనగర్ జట్టుపై మథర్‌థెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పెద్దపల్లి జట్టు గెలుపొందింది. శ్రీహంసవాహిని డిగ్రీ కళాశాల సిరిసిల్లపై కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ సింగాపూర్ జట్టు విజేతగా నిలిచింది. రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల జగిత్యాలపై జె.ఎన్.టి.యు.మంథని జట్టు గెలుపొందింది. అక్షయ డిగ్రీ కళాశాలపై శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాల గోదావరిఖని జట్టు విజేతగా నిలిచింది.


విట్స్, నిగమ మధ్యపోటీ

నేడు జరిగే పోటీలు

- ఉదయం 8 గంటలకు ట్రినిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కరీంనగర్- వాగేశ్వరీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కరీంనగర్
- ఉదయం 8 గంటలకు మథర్‌థెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పెద్దపల్లి- శ్రీచైతన్య డిగ్రీ కళాశాల కరీంనగర్
- ఉదయ 11.00 గంటలకు కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ సింగాపూర్- ప్రతిమా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కరీంనగర్
- ఉదయం 11.00 గంటలకు మథర్‌థెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పెద్దపల్లి- శ్రీచైతన్య డిగ్రీ కళాశాల కరీంనగర్‌లో గెలుపొందిన జట్టుతో శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాల గోదావరిఖని జట్టు తలపడనుంది.
- మధ్యాహ్నం 2.30 గంటలకు ట్రినిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కరీంనగర్- వాగేశ్వరీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కరీంనగర్‌లో గెలుపొందిన జట్టుతో నిగమ ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి జట్టు తలపడుతుంది.
- మధ్యాహ్నం 2.30 గంటలకు జె.ఎన్.టి.యు. మంథని- శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల కోరుట్ల.


రామకృష్ణ డిగ్రీ కళాశాల, జె.ఎన్.టి.యు.మంథని


రన్ అవుట్: వివేకానంద, ప్రతిమా మెడికల్ కళాశాల


రన్ అవుట్: అక్షయ, శ్రీచైతన్య

రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి

జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే: రైతులను ఆదుకోవడంలో రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలా విఫలమైందని సీఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జగిత్యాలలో విలేకరుల సమావేశం జరిపారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుడిదోమలతో ధాన్యం దిగుబడి, గులాబీరంగు పురుగుతో పత్తిలో దిగుబడిని రైతులు కోల్పోగా వీటికి బోనస్ కల్పించాలని శాసనసభలో కోరితే ప్రభుత్వం నిష్కర్షగా తిరస్కరించడం రైతులపట్ల చిత్తశుద్ధిలేమికి నిదర్శనమన్నారు. రైతులు పండించిన సమయంలో సన్నవడ్లకు రూ.1,800 సరాసరి ధరుండగా పత్తికి మద్దతుకన్నా చాలా తక్కువగా ధర పలికిందన్నారు. రైతులు అమ్మిన తరువాత వడ్లకు క్వింటాలుకు రూ.600, పత్తికి రూ. 1,500కుపైగా పెరగడంతో పెంపు లాభం రైతులకు దక్కలేదన్నారు. కనీసం తక్కువ ధరలున్నపుడు రైతుబంధు పథకాన్ని రైతులు వినియోగించుకునేలా చూడటంలో విఫలంకాగా ధరల స్థిరీకరణకు నిధులను కేటాయించలేదన్నారు. జగిత్యాల జిల్లాకు


మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

రబీకి రూ.523 కోట్ల పంటరుణ పంపిణీ లక్ష్యంకాగా రూ.124 కోట్లను మాత్రమే పంపిణీ చేయడంతో రైతులు పంటలబీమా పథకానికి నోచుకోలేకపోయారన్నారు. అదనపు భారం భరించి వ్యవసాయానికి 24 గంటల సరఫరాను ఇస్తున్నట్లు పేర్కొన్నా దీనివల్ల రైతులకు ఒనగూరే ప్రయోజనం శూన్యమన్నారు. అదనపు విద్యుత్ భారాన్ని భరించే బదులుగా మొత్తంతో రైతులకు ఈ రబీ నుంచే ఎకరాకు రూ. 4 వేల పెట్టుబడి రాయితీని అందిస్తే బాగుండేదన్నారు. కస్టమర్ ఛార్జీల పేరిట వరినాట్ల సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లకు సరఫరా నిలిపివేస్తూ రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. సోలార్ విద్యుత్‌కు యూనిట్‌కు రూ. 4.50కి గరిష్ఠ ధరను కేంద్రం ఖరారుచేసినా తెలంగాణ ప్రభుత్వం రూ. 5.50 చెల్లించి కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకోవడంలోని మతలబు వెల్లడించాలన్నారు. పగటిపూట 12 గంటల నాణ్యమైన సరఫరా ఇచ్చినా రైతులు సంతోషంగా పంటలను పండిస్తారన్నారు. తెలంగాణ ఏర్పడినప్పట్నుంచి రైతులకు 6శాతం వడ్డీరాయితీని చెల్లించలేదని, సింగరేణి, భూపాలపల్లిల్లో విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను స్థాపించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. గిట్టుబాటుగాని పంట ఉత్పత్తులకు రాష్ట్రప్రభుత్వం బోనస్‌ను కల్పించాలని డిమాండ్ చేశారు. పురపాలక అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి, మాజీ అధ్యక్షుడు గిరి నాగభూషణం, సారంగాపూర్ మండల మాజీ ఉపాధ్యక్షుడు బేతి పూర్ణచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగులకు శుభవార్త

భగత్‌నగర్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నూతన సంవత్సర కానుకగా వ్యవసాయానికి 24 గంటలపాటు విద్యుత్తు సరఫరాను ఇచ్చిన విషయం తెలిసిందే.. ఇదే సమయంలో విద్యుత్తు ఉద్యోగులు, కార్మికులకు సైతం కానుకను ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని విద్యుత్తు ఉద్యోగులు, ఇంజనీర్లు, కార్మికులకు ఒక ఇంక్రిమెంట్‌ను ప్రకటించింది. ఈ ఇంక్రిమెంట్‌కు సైతం 24 గంటల విద్యుత్తు ఇంక్రిమెంట్ అంటూ పేర్కొన్నట్లు సమాచారం.. కాగా ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్తు సరఫరాకు తమ వంతు కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇంక్రిమెంట్‌ను ప్రకటించారని విద్యుత్తు ఉద్యోగుల సంఘం(1104) రాష్ట్ర అధ్యక్షుడు పద్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు సాన జయాకర్ తెలిపారు. విద్యుత్తు ఉద్యోగుల శ్రమను గుర్తించి సీఎం ఇంక్రిమెంట్ ప్రకటించడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేస్తున్న సమయాన్ని పురస్కరించుకొని విద్యుత్తు ఉద్యోగులకు ప్రత్యేకంగా ఇంక్రిమెంట్ ప్రకటించారని తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్ తెలిపారు. ఆయన వెంట మోహన్‌రెడ్డి, మునీందర్, అసరి ప్రకాశ్, మిర్జాన్‌లు ఉన్నారు.

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?



Writer:
K. Srinivasa Rao
Subject Expert

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)

ప్రతిభ

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవిత్వోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవిత్వోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

'కిన్నెరసాని' ఎవరి ఊహా ప్రేయసి ...?

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. 'అందరూ ఒక్కటే' అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి 'మేము సైతం' అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

'భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడీని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - 'చెరసాలల్ పృధుచంద్రశాలలెయగున్... ' అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి 'కోకిలస్వామి' అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

'ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము'

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని 'మహాత్ముడి ఆస్థాన కవి' అంటారు. 'తెనుగులెంక' (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి 'రాష్ట్ర గానం', 'మహాత్మకథ', 'ధర్మజ్యోతి' లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరినిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ 'నిరుద్ధ భారతం' రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

'మాతలకు మాత సంకల సంపత్సమేత
మా భరతమాత'

అన్న జాషువా 'బాపూజీ', 'నేతాజీ' లాంటి ఖండ కావ్యాలే కాకుండా, 'గబ్బిలం' సగమంతా దేశభక్తిని చాటేదే. గడియారం వేంకటశేషశాస్త్రి 'శివభారతం', దుర్భాక రాజశేఖర శతావధాని 'రాణా ప్రతాపసింహ', విశ్వనాథ 'ఝాన్సీలక్ష్మి' ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. 'జాతీయ గేయ కవిసార్వభౌమ'గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన 'మాకొద్దీ తెల్లదొరతనము దేవా..' అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన 'స్వరాజ్యసోపానాలు', 'గాంధీ మహోదయం', కొప్పరపు సుబ్బారావు రాసిన 'రోషనార', వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన 'ప్రతాపరుద్రీయం' లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 'గాంధీ దండకం' రాస్తే మంగిపూడి 'గాంధీ శతకం' రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ 'దేశభక్తి' గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్ర రాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.


రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

భావ కవిత్వోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. 'లిరికల్ పొయెట్రీ' పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్‌స్పియర్‌ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. 'భావ కవిత్వం' అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి 'అభావ కవిత్వం' అంటే సముచితంగా ఉంటుందన్నారు. 'వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే' అన్నారు సి.నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి 'ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు' అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు 'తృణ కంకణం' కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన 'అమలిన శృంగార సిద్ధాంతం' ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి - ఊర్వశి
నాయని సుబ్బారావు - వత్సల
అడవి బాపిరాజు - శశికళ
శివశంకరశాస్త్రి - హృదయేశ్వరి
విశ్వనాథ - కిన్నెరసాని

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను 'ఆంధ్రా షెల్లీ' అంటారు. 'కృష్ణపక్షం'లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మీ త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. 'రేయి కడుపున చీకటి ఛాయవోలె' అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం 'అంధానుకరణ' తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు 'నేటికాలపు కవిత్వం' అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం 'పులుముడు కవిత్వం'గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. 'కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము' అని సినారె ప్రకటించారు.

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకవుల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	'ఆకులో ఆకునై పూవులో పూవునై .....' 'నవ్విపోదురుగాక నాకేటిసిగ్గు' 'నా మరణశయ్య పరచుకున్నాను నేనె'
నాయని సుబ్బారావు	'దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను'
నండూరి సుబ్బారావు	'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు'
బసవరాజు అప్పారావు	'కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే'
రాయప్రోలు సుబ్బారావు	'సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ'
గురజాడ అప్పారావు	'ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును'
విశ్వనాథ సత్యనారాయణ	'జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నిలా'

అభ్యాస ప్రశ్నలు

1. 'చెరసాలల్ పృధు చంద్రశాలలె యగున్ ....' అన్నదెవరు?
1) రాయప్రోలు 2) గరిమెళ్ల
3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ

2. 'మహాత్ముడి ఆస్థాన కవి'గా పేరుగాంచింది ఎవరు?
1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
3) విశ్వనాథ 4) గురజాడ

3. 'జాతీయ గేయ కవిసార్వభౌమ' ఎవరు?
1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
3) దాశరథి 4) గరిమెళ్ల

4. 'నిరుద్ధ భారతం' రాసిన కవి ఎవరు?
1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు

5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం

6. 'కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి' రాసినవారు?
1) బసవరాజు అప్పారావు
2) తుమ్మల సీతారామమూర్తి
3) జాషువా 4) కాళోజీ

7. 'జాతీయోద్యమ కవిత్వం'పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
3) జి.ఎన్.రెడ్డి 4) ఆరుద్ర

8. 'శ్రీగాంధి నామం మరువాం మరువాం ...' అనే గేయం రచించిన కవి ఎవరు?
1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు

9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ

10. 'అమలిన శృంగార సిద్ధాంతం' అంటే ఏమిటి?
1) దాంపత్య శృంగారం
2) దేవతా స్త్రీల శృంగారం
3) స్నేహపూర్వకమైన శృంగారం
4) వియోగ శృంగారం

11. భావ కవిత్వపు కాలం ఏది?
1) 1910–25 2) 1910–35
3) 1915–35 4) 1900–25

12. 'శశికళ' ఎవరి ఊహా ప్రేయసి?
1) దేవులపల్లి 2) విశ్వనాథ
3) అడివి బాపిరాజు 4) ఎవరూకాదు

13. 'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....' అన్న కవి రాసిన కావ్యం ఏది?
1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
3) కిన్నెరసాని పాటలు
4) బసవరాజు గేయ సంపుటి

14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
1) మంచుమంట 2) వలపుటాకలి
3) మూగకనులు 4) అన్నీ

15. 'నేటి కాలపు కవిత్వం' రచించిందెవరు?
1) సి.ఆర్.రెడ్డి 2) దేవులపల్లి
3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సమాధానాలు


1–3	4–3	7–2	10–3	13–1
2–1	5–1	8–1	11–2	14–4
3–4	6–1	9–4	12–3	15–3.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ...
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!







ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**


జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్;
ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

రూ.కోటి కోసం... సమీప బంధువు కిడ్నాప్

● పెద్ద నోట్ల రద్దుతో డబ్బులిచ్చేందుకు గడువు ● తిరిగి ఇవ్వకపోవడంతో కారు అపహరణ

● పదహారు నెలల తర్వాత ముఠా గుట్టురట్టు ● పరారీలో ప్రధాన నిందితుడు.. అతడి ఇద్దరు భార్యలు



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్‌వోటీ అదనపు డీసీపీ సయ్యద్ రఫీక్

ఈనాడు, హైదరాబాద్‌– న్యూస్‌టుడే, మేడిపల్లి

పెద్దగా చదువుకోలేదు కానీ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతుంటాడతను. అందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో సమీప బంధువును కిడ్నాప్ చేయాలని అనుచరుల్ని ఆదేశించాడు... అనుకున్నట్లుగానే అనుచరులు విజయవంతంగా కిడ్నాప్ చేసి రూ.కోటి డిమాండ్ చేశారు. పెద్ద నోట్ల రద్దు వల్ల అంత మొత్తం ఇచ్చుకునేందుకు బాధితుడు గడువు అడగడంతో గట్టిగా బెదిరించి వదిలేశారు. గడువులోపు డబ్బు ఇవ్వకపోవడంతో బాధితుడి కారును అపహరించి బెంగళూరులో దాచారు. ఇదంతా జరిగి పదహారు నెలలు గడిచాక బండారం బహిర్గతం కావడంతో పోలీసులు ముఠా గుట్టును రట్టు చేశారు. అచ్చం సినీఫక్కీని తలపిస్తున్న ఈ ఉదంతం రాచకొండ కమిషనరేట్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌వోటీ అదనపు డీసీపీ సయ్యద్ రఫీక్, ఇన్‌స్పెక్టర్లు నవీన్‌కుమార్, జగన్నాథ్‌రెడ్డితో కలిసి మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వరశర్మ ఈ ఘటన పూర్వాపరాల్ని సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

కింగ్ పిన్ గడ్డి సదానంద్

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం కిష్టంపల్లికి చెందిన గడ్డి సదానంద్ అలియాస్ నందు(38) కొన్నేళ్లుగా హైదరాబాద్ హబ్సిగూడలో 'గ్రాఫ్ టెక్నాలజీ' కన్సల్టెన్సీ సంస్థను నిర్వహిస్తున్నాడు. సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తుంటాడు. అందులో నష్టాలు రావడంతో అడ్డదారి తొక్కాలని నిర్ణయించుకున్నాడు. తనకు సమీప బంధువు, మేడిపల్లి బోడుప్పల్‌లోని పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ సుశీల్‌ను కిడ్నాప్ చేసేందుకు కుట్ర పన్నాడు. ఆ బాధ్యతను తన చిన్ననాటి స్నేహితుడు, రామగిరి మండలం సెంటినరీకాలనీ ఎస్‌టీ2-906లో ఉండే చల్లగోని సంతోష్ అలియాస్ సంతు(42)కు అప్పగించాడు. ఈ విషయాన్ని నందు తన డ్రైవర్, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గాంధీనగర్‌కు చెందిన కావేటి రాజ్‌కుమార్ అలియాస్ సన్నీ(26)కు తెలిపాడు. పథకంలో భాగంగా బెల్లంపల్లికి చెందిన అల్గోటి రాహుల్(27), ఎండీ యూనిస్‌ఖాన్(27), ఏలూరి నరేశ్(26), పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఎరుకల నరేశ్(26)లను కలుపుకొని ముఠా కట్టారు. సదానంద్ వీరందరిని హబ్సిగూడలోని తన ఇంటికి పిలిచి కిడ్నాప్ పథకం వివరించాడు. పథకంలో భాగంగా ముఠా ముందుగా కీసర ఆర్‌ఎల్‌ఎన్ కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుంది. సుశీల్‌ను కిడ్నాప్ చేశాక ఆ ఇంటిలో బంధించాలని పన్నాగం పన్నారు. సుశీల్‌ను కిడ్నాప్ చేసి తరలించేందుకు కరీంనగర్ నుంచి ఇండికా కారును అద్దెకు తీసుకున్నారు. దారి గుర్తించకుండా ఉండేందుకు సుశీల్ మొహానికి ముసుగు కోసం మంకీక్యాప్, పోలీసులమని నమ్మించేందుకు బ్యాటన్‌లైట్‌ను కొనుగోలు చేశారు.



స్వాధీనం చేసుకున్న పిస్తోలు, సెల్‌ఫోన్లు

పథకం తారుమారు

2016 సెప్టెంబరులో పథకం అమలుకు వ్యూహం వేసి, పలుమార్లు రెక్కీ నిర్వహించారు. సుశీల్ స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో కిడ్నాప్ చేయాలని నిర్ణయించుకున్నారు. డిసెంబరు 14న రాత్రి ఏడు గంటల సమయాన్ని ముహూర్తంగా నిర్ణయించుకున్నారు. స్కూల్ వద్దకు వెళ్లి సుశీల్ బయలుదేరుతున్న సమాచారాన్ని సంతోష్‌కు యూనిస్‌ఖాన్ చేరవేశాడు. సంతోష్, రాహుల్, కిరణ్, నరేశ్ ముందుగానే నాచారం సమీపంలోని చిలకానగర్ క్రాస్‌రోడ్డు వద్ద కాపు కాశారు. సుశీల్ ప్రయాణిస్తున్న కారును సంతోష్ ఆపాడు. తనను తాను పోలీస్‌గా నమ్మించేందుకు చేతిలో బ్యాటన్‌లైట్‌ను పట్టుకున్నాడు. ఇండికా కారులో పోలీస్ అధికారి కూర్చుని రమ్మంటున్నారని సుశీల్‌ను తీసుకొచ్చాడు. కారు వెనక సీటులో అధికారిగా కూర్చున్న కిరణ్.. మాట్లాడే పని ఉందంటూ సుశీల్‌ను కారులోకి రమ్మన్నాడు. అందుకు సుశీల్ అభ్యంతరం తెలపడంతో వెనక నిల్చున్న సంతోష్ గట్టిగా లోపలికి తోశాడు. అనంతరం రాహుల్ కారును ముందుకురించాడు. దీన్నంతటినీ కొద్ది దూరం నుంచి సదానంద్, రాజ్‌కుమార్ గమనిస్తూ ఉండిపోయారు. దారి గుర్తు పట్టకుండా ఉండేందుకు కారులో సుశీల్‌కు మంకీక్యాప్ తొడిగిన ముఠాసభ్యులు.. అతడిని చితకబాది తీవ్రంగా భయపెట్టారు. అనంతరం కీసరలోని గదికి తీసుకెళ్లి బంధించారు. తనను చంపుతారని భయపడిన సుశీల్.. దుండగులు అడిగిన రూ.కోటి ఇచ్చేందుకు అంగీకరించాడు. అదే సమయంలో పెద్ద నోట్లు రద్దు కావడంతో వారం గడువు కావాలని సుశీల్ ప్రాధేయపడ్డాడు. మరోవైపు కొడుకు కనిపించడం లేదని సుశీల్ తండ్రి రాజమౌళి మేడిపల్లి ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ ఉదంతంపై మీడియాలో ప్రసారం కావడంతోపాటు సుశీల్ వారం గడువు కోరడంతో నిందితులు అతడిని వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు. సుశీల్ వద్ద నుంచి చరవాణి, బంగారు గొలుసు, ఉంగరం, టిస్సాట్ గడియారం, డెబిట్‌కార్డు, కారు తాళాలు తీసుకొని వదిలివేశారు. పోలీసులు చెబితే తీవ్ర పరిణామాలు తప్పవని బెదిరించారు.

అపహరించిన కారు బెంగళూరుకు..

వారం గడిచినా సుశీల్ డబ్బులివ్వకపోవడం.. తమ ఫోన్లకు స్పందించక పోవడంతో ఈసారి దుండగులు మరో పథకమేశారు. 2017 జనవరి 31న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సుశీల్ ఇంటికి వెళ్లారు. అప్పటికే సుశీల్‌కు చెందిన వోక్స్‌వ్యాగన్ కారు తాళాలు వారి దగ్గరున్నాయి. వాటిలో ఇంటి బయట ఉన్న కారును అపహరించుకుపోయారు. అనంతరం నందు సూచన మేరకు సంతోష్ కారును నేరుగా బెంగళూరుకు తీసుకెళ్లి అక్కడి విమానాశ్రయంలో పార్క్ చేశాడు. తర్వాత నందు విమానంలో బెంగళూరుకు చేరుకుని కారును తన భార్య శిరీషకు చెందిన అపార్ట్‌మెంట్‌లో భద్రపరిచాడు. కారు నామఫలకం మార్చేసి బెంగళూరుకు వెళ్లినప్పుడు వినియోగించేవాడు. మరోవైపు ఈ వ్యవహారాల గురించి బయట ఎక్కడా మాట్లాడొద్దని నందు.. మిగతా సభ్యులకు రూ.లక్ష ఇచ్చాడు. ఆ డబ్బు అయిపోవడంతో సంతోష్ మరికొంత డబ్బు ఇవ్వాలని నందుపై ఒత్తిడి పెంచాడు. అప్పటికే వ్యాపారంలో నష్టపోవడంతో సుశీల్ కారును అమ్మాలంటూ నందు.. సంతోష్‌ను పురమాయించాడు. ఆ కారును హైదరాబాద్ తీసుకొచ్చిన సంతోష్ అమ్మేందుకు ప్రయత్నిస్తున్న సమాచారం మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులకు అందింది. ముఠా కదలికలపై నిఘా ఉంచడంతో నందు మినహా మిగిలిన నిందితులు సోమవారం ఘట్‌కేసర్ ఓఆర్‌ఆర్ దగ్గర చిక్కారు. వారి వద్ద నుంచి .32 పిస్టల్, ఆరు తుటాలు, వోక్స్‌వ్యాగన్, ఇండికా(ఏపీ 15బీజీ 4563), సుశీల్‌కు చెందిన గొలుసు స్వాధీనం చేసుకున్నారు. సంతోష్ ఇచ్చిన సమాచారంతో హబ్సిగూడలోని నందు ఇంటికి వెళ్లిన పోలీసులు తాళం వేసి ఉండటంతో అతడు వినియోగిస్తున్న గ్లువ్‌కారును సీజ్ చేశారు. దర్యాప్తులో నందు తన లైసెన్స్‌డ్ పిస్టల్‌ను సంతోష్‌కు ఇచ్చినట్లు గుర్తించారు.

తప్పుడు ధ్రువపత్రాలతో...

పోలీసుల దర్యాప్తులో నందు గురించి విస్మయకర వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. తప్పుడు పత్రాలతో పలు బ్యాంకుల నుంచి రుణాలు పొందినట్లు తేలింది. తన కన్సల్టెన్సీ సంస్థలో పలువురిని ఉద్యోగులుగా సృష్టించి.. వారి వేతన ధ్రువీకరణ పత్రాలతో ఈ రుణాలు తీసుకున్నట్లు గుర్తించారు. నందు చేస్తున్న అక్రమాల గురించి అతడి భార్యలు శిరీష, స్వప్నలకు తెలుసని, వారూ సహకారం అందించినట్లు డీసీపీ తెలిపారు. పరారీలో ఉన్న సదానంద్‌తోపాటు వారిద్దరి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00	జబర్దస్త్ రిమిక్స్
01:00	అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15	పిట్టగోడ రిపీట్
01:30	పటాస్ రిపీట్
02:00	అల్లరే అల్లరి రిపీట్
02:30	సరదాగా కాసేపు
03:00	తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30	పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30	నా షో నా ఇష్టం రిపీట్
05:00	జిల్ జిల్ జిగా
06:00	అమృతం రిపీట్
06:30	ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30	తారక్ మామా అయ్యోరామ
08:00	అల్లరే అల్లరి
08:30	సరదాగా కాసేపు
09:00	పటాస్
09:30	మహాతల్లి
09:45	ఫ్రూట్స్
10:00	నా షో నా ఇష్టం రిపీట్
11:00	పటాస్ రిపీట్
11:30	ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ. 10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవి: గుండె ఆరోగ్యం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవి: చర్మ సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవి: మధుమేహం (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి: ENT (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్శీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్‌డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC: ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, మధ్యాహ్నం:12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), సాయంత్రం: 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగష్టేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV: ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారాస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, సాయంత్రం: 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారాస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, రాత్రి: 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, మధ్యాహ్నం: 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, సాయంత్రం: 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, రాత్రి: 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

మా: ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, మధ్యాహ్నం: 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, సాయంత్రం: 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, రాత్రి: 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI: ఉదయం: 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), మధ్యాహ్నం: 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, రాత్రి: 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్ఫెక్ట్.

HBO: ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.


కలెక్టర్‌కు పూలతొట్టిని అందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ యాస్మిన్ బాషా


ఎస్పీకి కేకు తినిపిస్తున్న అదనపు ఎస్పీ

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జేసీతో పాటు జిల్లా అధికారులు, తహసీల్దార్‌లు, ఇతర ఉద్యోగులు కలెక్టర్ కృష్ణభాస్కర్‌ను కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలోనే కలెక్టర్ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అధికారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అధికారులు పూలతొట్టిలను కలెక్టర్‌కు అందజేశారు. 2018లో అధికారులు, ఉద్యోగులు విధినిర్వహణలో క్రమశిక్షణతో పనిచేసి ఉన్నత ఉద్యోగులుగా గుర్తింపు తీసుకురావాలని పాలనాధికారి అన్నారు. కార్యక్రమంలోజేసీ, డీఆర్వోలతో పాటు డీపీఓ శేఖర్, డీపీఆర్‌వో దశరథం, కలెక్టరేట్ ఏవో గంగయ్య, తహసీల్దార్ల సంఘం జిల్లా అధ్యక్షులు సదానందం, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎల్సాని ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లపట్టణం: రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఎస్పీ విశ్వజిత్ కంపాటి ఆదివారం అర్ధరాత్రి సిరిసిల్ల, వేములవాడల్లో పర్యటించి పరిస్థితులపై ఆరా తీశారు. సోమవారం ఉదయం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేకుకోశారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టిన సిబ్బందిని అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూశాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర ఎంత అవసరమో ప్రజా సహకారం అంతే కీలకమైందన్నారు.

విద్యార్థులకు ఉద్యోగుల నిధులనుంచి కానుక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీసీ వసతిగృహంలోని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డి.కృష్ణభాస్కర్ దుప్పట్లు, పరుపులు, దిండ్లు పంపిణీచేశారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం అధికారులు ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థలోని నిధులతో విద్యార్థులకు ఈ వస్తువులను కొనుగోలు చేసి పంపిణీచేశారు. విద్యార్థులు చలికి తట్టుకోలేక పోతుండటంతో గమనించిన కలెక్టర్ వారి నిధుల నుంచి సామగ్రిని కొనుగోలు చేసి విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయసంస్థ ఛైర్మన్ ఆకునూరి శంకరయ్య, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, తహసీల్దార్ రాజు, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

జిల్లాను అన్నిరంగాల్లో ప్రగతిపథంలో నిలుపుదాం

సిరిసిల్లపట్టణం: జిల్లాను అన్నిరంగాల్లో ప్రగతిపథంలో నిలిపేందుకు కృషి చేస్తామని జిల్లాకలెక్టర్ డి. కృష్ణభాస్కర్ అన్నారు. నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కేకు కోసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 2017సంవత్సరంలో అన్నిరంగాల్లో జిల్లా మంచి ప్రగతిని సాధించి తెలంగాణలోని ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. స్వచ్ఛదర్పణ్, పారిశుద్ధ్యం, ఓడీఎఫ్, భూదస్త్రాల నవీకరణ, పలు ఇతర అంశాల్లో ప్రథమంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త పాలనాధికారి షేక్ యాస్మిన్‌బాషా, జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.



లక్షపుష్పార్చన పూజ చేస్తున్న అర్చకులు, గురుస్వామి; పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు

కనులపండువగా అయ్యప్ప పడిపూజ

కోరుట్ల పట్టణం, న్యూస్‌టుడే: కోరుట్ల పట్టణంలోని అయ్యప్పగుట్ట శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞానసరస్వతీమాత ఆలయం ఆవరణలో సోమవారం సామూహిక అయ్యప్పస్వామి పడిపూజ కనులపండువగా నిర్వహించారు. తొలిసారి దీక్ష స్వీకరించిన కన్నెస్వాములు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బండి మహదేవ్, పోతని నవీన్, శికారి అరుణ్, ఎన్నమనేని మురళీధర్‌రావు, వనతడుపుల ఈశ్వర్‌ప్రసాద్, పైకారి నితీష్, కస్తూరి సోమేశ్వర్‌ల ఆధ్వర్యంలో సామూహికంగా అయ్యప్ప పడిపూజ జరిపారు. అర్చకులు పాలెపు రాముశర్మ గణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలు, పడి పూజ నిర్వహించారు. 18 మెట్లకు జ్యోతులు వెలిగించారు. దీక్షాస్వాములు భజనలు, అయ్యప్ప నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పడిపూజను తిలకించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్‌ఛైర్మన్ శీలం వేణుగోపాల్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి, తెరాస పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, యాటం కరుణాకర్, బట్టు సునీల్, నాయకులు అనూప్‌రావు, గుడ్ల మనోహర్, ఆడెపు మధు, పుప్పాల ప్రభాకర్, అయ్యప్ప ఆలయం అధ్యక్షులు అల్లె సంగయ్య, గురుస్వాములు చిద్రాల నారాయణ, మంచాల సుధాకర్, పందిరి శ్రీనివాస్, శ్రీధర్, గడ్డం మధు, గుంటుక శ్రీనివాస్, బట్టు హరికృష్ణ, బెజ్జారపు రాజు, గాజెంగి లక్ష్మిపతి, ఎంఈవో గంగుల నరేశం, గణాంక అధికారి రేగుంట రాజారాం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష పుష్పార్చన:

కోరుట్ల పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం లక్ష పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు పాలెపు రాముశర్మ, ఆలయ అధ్యక్షులు అల్లె సంగయ్య, గురుస్వామి చిద్రాల నారాయణ దాతల సహకారంతో వివిధ రకాల పుష్పాలతో అయ్యప్పకు అర్చనలు , పూజలు జరిపారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

తెలంగాణచౌక్, న్యూస్‌టుడే : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నా పాలకులకు పట్టించుకోవడం లేదని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో పాత్రికేయులతో మాట్లాడారు. దేశంలో 18 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో తమ సామాజిక వర్గీయులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, 10 రాష్ట్రాల్లో బీసీలుగా ఉన్నారని తెలిపారు. ఒకే వృత్తి, ఒకే సామాజిక వర్గం అయిన మమ్ముల్ని రెండు రకాలుగా చూడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై రజకులను మలిదశ పోరాటానికి సిద్ధం చేయడానికి చాకిరేవు పేరుతో పోరుయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మెగా మేళాలు

రాంపూర్(కరీంనగర్): కరీంనగర్ బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో కొత్తగా ప్రీపెయిడ్ మొబైల్ కనెక్షన్ల వినియోగదారుల కోసం జిల్లాలో మంగళవారం నుంచి ఈ నెల 6వ తేదీ వరకు ఉచిత సిమ్ ఆఫర్ మెగా మేళాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా జనరల్ మేనేజర్ పి.సుధాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 50 ప్రదేశాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో వినియోగదారులకు ఉచితంగా సిమ్‌లను అందిస్తున్నామని చెప్పారు. సిమ్‌కార్డుతో పాటు 350 ఎంబీ డేటాను ఉచితంగా పొందవచ్చని, వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న ఆఫర్ రూ.429 ప్లాన్‌తో 84 రోజుల వరకు అపరిమిత వాయిస్‌తో నిత్యం 1జీబీ డేటా పొందవచ్చని తెలిపారు.

భాజపా కాలమానిని ఆవిష్కరణ


కాలమానిని ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, న్యూస్‌టుడే: భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ముద్రించిన భాజపా కాలమానిని సోమవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలోని అద్దాల మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.

శివ దీక్షలు 3న ప్రారంభం

వేములవాడ, న్యూస్‌టుడే: వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 3 నుంచి మండల శివ దీక్షలు ప్రారంభమవుతాయని గురు స్వాములు వాసాల మర్రి గోపి, తుమ్మల బీమన్న తెలిపారు. శివ దీక్షలు స్వీకరించే స్వాములు ఉదయం 5 గంటలకు స్వామివారి కళాభవన్‌కు రావాలని కోరారు. అర్ధ మండల శివదీక్షలు ఈనెల 22న వసంత పంచమి రోజున స్వీకరించాలని సూచించారు.


దేవస్థానంలో స్వామివారి దర్శనానికి వేచి ఉన్న భక్తులు

ధర్మపురి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ధర్మపురి, న్యూస్‌టుడే: ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం వేద పండితులు అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం సిబ్బంది, అర్చకులు వారికి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

పాడి పంటలతో సర్వతోముఖాభివృద్ధి సాధించాలి


దేవస్థానంలో ప్రభుత్వ చీఫ్‌విప్ ఈశ్వర్

ధర్మపురి, న్యూస్‌టుడే: ప్రాజెక్టులతో కళకళలాడుతూ పాడి పంటలతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని సాధించాలని నూతన సంవత్సరం సందర్భంగా లక్ష్మీనరసింహున్ని ప్రార్థించినట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆయన సోమవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తోందని, ప్రజల అభీష్టాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు చీఫ్‌విప్‌కు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటాలను అందజేశారు. పలువురు విద్యార్థులు, యువకులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ధర్మపురి సర్పంచి సంగి సత్తెమ్మ, సహకార సంఘం అధ్యక్షుడు బాదినేని రాజేందర్, ఎంపీటీసీ సభ్యులు రమేష్, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, సౌళ్ళ భీమయ్య, పులిశెట్టి మల్లేశం, ధర్మకర్తలు ఇనుగంటి వెంకటేశ్వరరావు, జోగినిపెల్లి రమాదేవి, మురికి భాగ్యలక్ష్మి, జెట్టి రాజన్న పాల్గొన్నారు.

ఘనంగా శోభాయాత్ర

ఇల్లంతకుంట, న్యూస్‌టుడే: ఇల్లంతకుంట మండలంలోని జంగంరెడ్డిపల్లెలో సోమవారం రాత్రి రామలింగేశ్వరస్వామి మహాశోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆలయంలో రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించారు. సోమవారం ప్రత్యేకంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన పెంచుకోవాలన్నారు.

మానకొండూర్

పశువైద్య సిబ్బందిని నియమించాలి

శంకరపట్నం, న్యూస్‌టుడే: మండలంలోని ఎరడపల్లి గ్రామంలో గతకొన్ని నెలలుగా పశువైద్య సిబ్బంది లేకపోవడంతో జీవాలకు వైద్యం కరవైందని భాజపా మండలశాఖ ఉపాధ్యక్షులు, వార్డు సభ్యులు కొయ్యడ అశోక్ యాదవ్ అన్నారు. గ్రామంలోని గొర్రెలు, మేకలు, పశువులకు వైద్యం అందడం లేదన్నారు. గ్రామానికి లైవ్‌స్టాక్ సిబ్బంది నియమాకం చేసి పశువులకు వైద్యం అందేలా చూడాలన్నారు.


ఎమ్మెల్యే రసమయికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు


శంకరపట్నంలో రంగవల్లులు వేస్తున్న మహిళలు


వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు


అంబేడ్కర్ సంఘంలో వేడుకలు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తిమ్మాపూర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను తెరాస నాయకులు ఘనంగా నిర్వహించారు. మానకొండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేశారు. కేకుకోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ఉల్లెంగుల పద్మ, సర్పంచి పుప్పాల కనుకయ్య, నాయకులు ఉల్లెంగుల ఏకానందం, ఎడ్ల జోగిరెడ్డి, పొన్నాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: శంకరపట్నం మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు, చిన్నారులు కేకులుకోసి మిఠాయిలు పంపిణీ చేశారు. మహిళలు ఇంటి ముందు ముగ్గులు వేశారు. కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగవల్లులు వేశారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎల్‌ఎండీకాలనీ(తిమ్మాపూర్),న్యూస్‌టుడే: తిమ్మాపూర్ మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలో గల ఆల్‌సెయంట్ చర్చిలో పాస్టర్ రెవ. ఆర్. జీవరత్నం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం వేకువ జాము వరకు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యప్రదర్శనలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం కేకు కోసి, మిఠాయిలు పంపిణీ చేశారు. సంఘ పెద్దలు పాల్గొన్నారు.

గన్నేరువరం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మైలారం గ్రామంలో కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి పులి రామకృష్ణ, గ్రామశాఖ యువజన విభాగం అధ్యక్షులు నూకల ప్రవీణ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా పార్టీ మండలాధ్యక్షులు గంప వెంకన్న హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు కటుకం తిరుపతి, కార్యదర్శి అనంతరెడ్డి, పురంశెట్టి బాలయ్య, రాజేశ్వరరెడ్డి, వరాల సత్తయ్య, యువజన అధ్యక్షులు గూడూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పారువెల్లలో అంబేడ్కర్ సంఘంలో

మండలంలోని పారువెల్ల అంబేడ్కర్ సంఘంలో దళిత సంఘం నాయకులు అలువాల కోటి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకుకోసి మిఠాయిలు పంచారు. పారువెల్ల బస్టాండు కూడలిలో తెరాస యువజన విభాగంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్య అతిథిగా సర్పంచి బద్దం తిరుపతిరెడ్డి హాజరై కేకుకోశారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బండిపల్లి నీలగిరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం, న్యూస్‌టుడే: శంకరపట్నం మండలంలోని పలు గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. యువకులు నృత్యాలతో హోరెత్తించారు. మండలంలోని తాడికల్, ఎరడపల్లి, మొలంగూర్, కొత్తగట్టు గ్రామాలలో యువకుల వేడుకలు అంబరాన్నంటాయి.

ఇల్లంతకుంట: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. యువజన సంఘాలు, కళాశాలల్లో, చిన్నారులు కేకుకోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.


రింగ్ డ్యాన్స్ చేస్తున్న చిన్నారి

అర్ధాకలి నుంచి విముక్తి..పది విద్యార్థులకు అల్పాహారం..

ఇల్లంతకుంట, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా జిల్లా విద్యాశాఖ ప్రత్యేక తరగతులకు శ్రీకారం చుట్టింది. ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఉదయం ఇంటి వద్ద ఆహారం తీసుకోకుండానే పాఠశాలకు వస్తున్నారు. దీంతో వారికి మధ్యాహ్న భోజనమే దిక్కవుతోంది. ఆకలితో అలమటిస్తూ చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. గతేడాది నుంచి 'గోరుముద్ద' పేరుతో పదో తరగతి విద్యార్థులకు జిల్లా పాలనాధికారి కృష్ణభాస్కర్ ప్రారంభించారు. ఈ సారి సైతం గోరుముద్ద కార్యక్రమం ప్రారంభించి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు.

కొనసాగుతున్న గోరుముద్ద కార్యక్రమం


పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

ఇల్లంతకుంట మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలలు, ఒకటి ఆదర్శ, ఒకటి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ సారి 415 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఈ నేపథ్యంలో గత నెల నుంచి పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. గతేడాది పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు వచ్చారు. అదే సమయంలో జిల్లా పాలనాధికారి 'గోరుముద్ద' పేరుతో దాతల సహకారంతో ప్రారంభించారు. ఉదయం ముందుగా రావడం సాయంత్రం ఆలస్యంగా వెళ్లడంతో మధ్యాహ్న భోజనంతోనే సరిపెట్టుకునేవారు. సాయంత్రం తినడానికి ఏం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యేవారు. ఇతర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు ఇంటికి వెళ్లేసరికి రాత్రి కావడంతో ఆకలితో అలమటించేవారు. దీంతో దాతలు సమకూర్చిన వాటితో ఒక్కో విద్యార్థికి రూ. 5 విలువైన అల్పాహారం అందిస్తున్నారు. దాతల సొమ్ముతో అటుకులు, ఉప్మా రవ్వ, కిచిడి తయారు చేసి విద్యార్థులకు సాయంత్రం అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలలకు గోరుముద్ద కార్యక్రమం కింద అల్పాహారం పంపిణీ చేసినట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

అల్పాహారంతో ఆకలి తీరుతుంది...



కర్నాకర్, విద్యార్థి. అనంతారం పాఠశాల

పదో తరగతి విద్యార్థులకు దాతలు, అధికారులు అల్పాహారం అందిస్తున్నారు. సాయంత్రం పూట ఆకలి తీరుతుంది. అటుకులు, కిచిడి అందిస్తున్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత సాయంత్రం ఏమి లేకపోవడం వల్ల ఆకలి వేసేది. అల్పాహారంతో ఏకాగ్రతతో చదువుతున్నాం. ప్రత్యేక తరగతులు ప్రారంభమైన నాటి నుంచి అల్పాహారం అందిస్తున్నారు.

ఇతర గ్రామాల వాళ్లం ఇబ్బంది పడుతున్నాం



ఎలుక శ్వేత, వెంకట్రావుపల్లె.

ప్రత్యేక తరగతుల కోసం ఇతర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులం అల్పాహారం కోసం ఇబ్బందులు పడుతున్నాం. చలికాలం కావడంతో ఉదయం తినాలంటే ఇబ్బందిగా ఉంది. ఉదయం ఇంటి నుంచి 7.30 లేదా 8 గంటలకు బయలు దేరాల్సి వస్తుంది. బస్సులు ఏడు గంటలకే ఉంటే అప్పుడే బయలుదేరాల్సి వస్తోంది. దాతలు ముందుకొస్తే బాగుంటుంది.

గోరుముద్ద అన్ని పాఠశాలల్లో కొనసాగుతుంది



బన్నాజీ, మండల విద్యాధికారి

గోరుముద్ద కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందుతుంది. దాతలు కూడా అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చారు. అన్ని పాఠశాలలకు గోరుముద్ద కార్యక్రమం కింద అల్పాహారం పంపిణీ చేస్తున్నాం. మరింత మంది దాతలు ముందుకు రావాలి.


మండల విద్యాధికారి కార్యాలయంలో నిరుపయోగంగా

శౌచాలయాలు లేక ఇబ్బందులు

శంకరపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామీణప్రాంతాలకు చెందిన మహిళలు, పలు ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన ఉద్యోగులు నిత్యం పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారు. పనుల కోసం వచ్చే వారికి కనీస సౌకర్యాలు కరవయ్యాయి. శౌచాలయాలు లేక పోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. పురుషులయితే బయటకు వెళ్తారు. మహిళలకు ఇబ్బందులు తప్పడం లేదు. పలు కార్యాలయాలలో మరుగుదొడ్లు ఉన్నా ఉద్యోగులు మాత్రమే ఉపయోగిస్తున్నారు. బయటి నుంచి వచ్చే వారి పరిస్థితి దయనీయంగా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు మండల కేంద్రంలో శౌచాలయాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడికి వచ్చే ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. మండలంలో ఇరవై గ్రామాలు ఉన్నాయి. ప్రజావాణి, మహిళల సమావేశాలు, ఉద్యోగుల సమావేశాలు తరచూ జరుగుతుంటాయి. అధిక సంఖ్యలో మహిళలు వస్తుంటారు. శౌచాలయాలు లేకపోవడంతో అసౌకర్యంగా ఉంది. మండల వనరుల కేంద్రంలో, వ్యవసాయ కార్యాలయంలో మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. చుట్టూ చెట్లు పెరిగాయి. మండల పరిషత్, తహసీల్దార్, ఇతర కార్యాలయాలలో సిబ్బంది ఉపయోగిస్తున్నారు. మండల ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసి శౌచాలయం ఏర్పాటు చేస్తే దూర ప్రాంతాల నుంచే వారికి ఉపయోగంగా ఉంటుందని ప్రజలు అంటున్నారు.

ఘనంగా వాహన పూజలు

గట్టుదుద్దెనపల్లి(మానకొండూర్), న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రెండో కొండగట్టుగా ప్రసిద్ధి చెందిన గట్టుదుద్దెనపల్లి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వాహన పూజ ఘనంగా నిర్వహించారు. పూజారులు ఉదయం స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

మానకొండూర్

గ్రామ సచివాలయం...నిర్మాణం ముమ్మరం

పలుచోట్ల పూర్తయిన భవనాలు

తిమ్మాపూర్, న్యూస్‌టుడే: గత పాలకుల హయాంలో చతికిలపడి, శిథిలావస్థకు చేరిన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆధునిక హంగులతో నూతన కార్యాలయాల కోసం కొద్దిరోజుల క్రితం నిధులు మంజూరు చేయగా, నిర్మాణ ప్రక్రియ శరవేగంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే పలు భవనాలు సకల సౌకర్యాలతో అందుబాటులోకి వచ్చాయి. మరికొన్ని ప్రగతిలో ఉండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి పంచాయతీలే కీలకం. గ్రామసభలే కాకుండా గ్రామాభివృద్ధికి ప్రణాళికలపై చర్చించుకోవాలంటే ఒక వేదిక అవసరం. అలాంటి వేదికలు లేక చాలా గ్రామాల్లో ఇబ్బందులు నెలకొన్నాయి. సొంత భవనాలు లేకపోవడంతో సమావేశాల నిర్వహణకు తిప్పలు పడేవారు. చేసేది లేక కొన్ని గ్రామాల్లో చెట్ల కింద చేపట్టే పరిస్థితి. సమస్యను గుర్తించిన ప్రభుత్వం మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను మంజూరు చేసింది. ఒక్కో సచివాలయ భవన నిర్మాణానికి రూ.13లక్షలు మంజూరు చేసింది. ఆయా గ్రామాల్లో ఇప్పుడిప్పుడే కొత్త భవనాలు సమకూరుతున్నాయి. ఇబ్బందులు తీరుతున్నాయి.

కరవైన పక్కా భవనాలు

మండలంలోని మొగిళిపాలెం, నల్లగొండ, పోరండ్ల, పర్లపల్లి, మల్లాపూర్, అల్గునూర్, పోలంపల్లి, గొల్లపల్లి, మన్నెంపల్లి, వచ్చునూర్, గ్రామాలలో సుమారుగా లక్ష పై చిలుకు జనాభా ఉంది. మండలంలోని దాదాపు అన్ని పంచాయతీలకు పక్కా భవనాలు లేవు. ఉన్నవి చాలాకాలంనాటివి కావడంతో అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో కొత్తగా భవనాల నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం 10 పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో ఉపాధి హామీ ద్వారా ఒక్కో భవనానికి రూ.13లక్షలు కేటాయించారు. అప్పట్లో స్థల కొరత, ఇతర సమస్యల కారణంగా చాలా చోట్ల నిర్మాణంలో జాప్యం జరిగింది. ఇలాంటి వాటిని పూర్తిచేయాలనే లక్ష్యంతో అధికారులు చొరవ చూపారు. ప్రస్తుత నిర్మాణ సామగ్రి ధరలకు అనుగుణంగా ఒక్కో భవానానికి రూ.13 లక్షలకు పెంచారు.

మూడు పూర్తి ... ఐదు ప్రగతిలో

మండలంలో పది పంచాయతీలకు పక్కా భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరు కాగా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు చేపట్టారు. ఇందులో మూడు భవనాలు మొగిళిపాలెం, నల్లగొండ, పోరండ్లలో పూర్తికాగా, మరికొన్ని రోజుల్లో పర్లపల్లి, మల్లాపూర్, అల్గునూర్, మన్నెంపల్లి, వచ్చునూర్ పూర్తికావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. స్థల కొరత వలన ఆగిపోయిన పోలంపల్లి, గొల్లపల్లి గ్రామాలలో సైతం త్వరలోనే నిర్మించబోతున్నట్లు అధికారులు చెబుతున్నారు. తిమ్మాపూర్ మండల పరిధిలో 20 గ్రామ పంచాయతీలున్నాయి. అన్ని పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసినా, కొన్ని భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోవడం, నిధులు వెనక్కి వెళ్లిన దుస్థితి వచ్చిందని ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఆయా భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరై పనులు జరుగుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నల్లగొండలో పూర్తయిన నూతన పంచాయతీ భవనం

అన్ని గ్రామాల్లో నిర్మిస్తాం పవన్‌కుమార్, ఎంపీడీవో



అన్ని గ్రామపంచాయతీ భవనాలకు పక్కా భవనాలు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యం. భవనాలు పూర్తిగా లేని చోట్ల, శిథిలావస్థకు చేరుకున్న చోట్ల ముందుగా నిర్మాణానికి అప్పట్లో ప్రతిపాదనలు పంపించాం. కొన్నిచోట్ల నిధులు మంజూరైనా స్థలాలు దొరక్కపోవడంతో కొంత జాప్యం చోటు చేసుకుంటుంది. ప్రజాప్రతినిధులు, స్థానికుల సహకారంతో ఆయా సమస్యలు పరిష్కరిస్తున్నాం. ఇప్పటికే మూడు గ్రామాల్లో నిర్మాణాలు పూర్తిదశలో ఉన్నాయి. ప్రస్తుతం మిగతా చోట్ల పంచాయతీ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

ప్రతీ కార్యక్రమం పంచాయతీ భవనంలోనే

దన్నమనేని సునిత, సర్పంచి, నల్లగొండ



ప్రభుత్వం గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యమిస్తోంది. గతంలో నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరగా ఉన్న భవనాలు ఇరుగ్గా ఉంటున్నాయి. మా గ్రామానికి మంజూరైన భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. మా హయాంలో నూతన పంచాయతీ భవనం నిర్మించడం ఆనందంగా ఉంది.

అన్నదాతల సంక్షేమానికే నిరంతర విద్యుత్తు

మానకొండూర్, న్యూస్‌టుడే: రైతులకు నిరంతరం నాణ్యమైన ఉచిత విద్యుత్తు సరఫరా పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి మానకొండూర్‌లో క్షీరాభిషేకం చేశారు. స్థానిక బస్టాండు వద్ద మండల రైతు సమన్వయకర్త రామంచ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. జడ్పీటీసీ సభ్యులు ఎడ్ల సుగుణాకర్ మాట్లాడుతూ వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు అందించడం గొప్ప కార్యక్రమమన్నారు. విద్యుత్తును వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లగల్ల నగేష్, రైతు సమన్వయకర్త రామంచ గోపాల్‌రెడ్డి, నాయకులు శాతరాజు యాదగిరి, రాచర్ల రామస్వామి, నెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


అల్గునూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

శంకరపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్తు సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల సోమవారం మండల కేంద్రంలోని కేశవపట్నంలో తెరాస నాయకులు ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి, మండల తెరాస అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పోచయ్య, ఎంపీటీసీ సభ్యులు రామస్వామి, ఓదెలు, రైతు సమన్వయ కమిటీ ఛైర్మన్ కొమురారెడ్డి తదితరులు ఉన్నారు.

అల్గునూర్(తిమ్మాపూర్), న్యూస్‌టుడే: దేశంలో ఎక్కడా లేని విధంగా సోమవారం నుంచి వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్తును అందించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో ఆయన చిత్రపటానికి సోమవారం మండలంలోని అల్గునూర్ కూడలిలో తెరాస నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం, పార్టీ మండలాధ్యక్షుడు ఎడ్ల జోగిరెడ్డి మాట్లాడుతూ..సీఎం నిర్ణయంతో ఎంతోమంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి చిందం కిష్టయ్య, ఎంపీటీసీ సింగిరెడ్డి స్వామిరెడ్డి, నాయకులు సిల్ల పర్శరాములు, జాప శ్రీనివాస్ రెడ్డి, సల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, న్యూస్‌టుడే: వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు సరఫరా నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఇల్లంతకుంట మండల కేంద్రంలో సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుడిసె ఐలయ్య యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు సిద్దం వేణు మాట్లాడుతూ. . రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎకరానికి రూ.8వేల పెట్టుబడిని ప్రభుత్వం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు గొడుగు తిరుపతి, ఉపాధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం, న్యూస్‌టుడే: మూడున్నర దశాబ్దాల తరబడి కరెంట్ కష్టాలతో విసుగుచెందిన అన్నదాతలకు కేసీఆర్ ప్రభుత్వం చమరగీతం పాడిందని పలువురు నాయకులు అన్నారు. మండలకేంద్రంలోని రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి జువ్వాడి మన్‌మోహన్‌రావు, ఏఎంసీ ఛైర్మన్ న్యాత సుధాకర్, పీచు చంద్రారెడ్డి, జాలి లింగారెడ్డి, గొల్లపల్లి రవి, కాంతాల కిష్టారెడ్డి, బుర్ర తిరుపతి పాల్గొన్నారు.


గన్నేరువరం: కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మానకొండూర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్

మానకొండూర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.


మండల కేంద్రంలో తనిఖీ నిర్వహిస్తున్న సీఐ

ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

తాడికల్(శంకరపట్నం), న్యూస్‌టుడే: మండలంలోని తాడికల్ గ్రామంలో ఆదివారం రాత్రి అయ్యప్పస్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మార్కండేయ కాలనీ యువత ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ దేవాలయంలో పడిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారి పద్దెనిమిది మెట్లను అలంకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

మానకొండూర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం అందజేశారు. దేవంపల్లికి చెందిన గాడిచెర్ల మహేష్‌కు రూ.లక్ష, లింగాపూర్‌కు చెందిన మెడగాని అనిష్‌కు రూ.3 లక్షలు అందజేశారు. మానకొండూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు ఎడ్ల సుగుణాకర్ వీటిని అందజేశారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లగల్ల నగేష్, రైతు సమన్వయకర్త రామంచ గోపాల్‌రెడ్డి, రాచర్ల రామస్వామి, బొల్లం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌడసంఘం నూతన నియామకం

అల్గునూర్(తిమ్మాపూర్), న్యూస్‌టుడే: తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ గ్రామంలో సోమవారం గౌడసంఘం నూతన కమిటీ నియామకం జరిపారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడిగా బుర్ర సురేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ముంజ శ్రీకాంత్ గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా ముంజ ప్రశాంత్, బుర్ర అనిల్, గౌరవ అధ్యక్షులుగా పడాల రమేష్ గౌడ్, కార్యదర్శులుగా, కోశాధికారిగా పంతంగి రవి, ముంజ మల్లేశం, గడ్డం అనిల్‌లు నియాయకమయ్యారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణే లక్ష్యం

తిమ్మాపూర్, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణే లక్ష్యంగా పని చేస్తామని, ప్రజలు సైతం తమవంతు సహకారం అందించాలని ఎల్ఎండీ ఠాణాకు నూతనంగా వచ్చిన ఎస్సై వి. వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండలంలోని ఎల్ఎండీ ఠాణాలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఠాణాకు వచ్చిన ప్రతీ వ్యక్తికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వర్లు

రైతు సంక్షేమానికే నిరంతర విద్యుత్తు

ముస్తాబాద్, న్యూస్‌టుడే: రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం 24గంటల విద్యుత్తు సరఫరా చేస్తుందని పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బత్తుల అంజయ్య అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం జరుపుకున్నారు. మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

వేములవాడ

దోబీఘాట్ నిర్మాణం కోసం పాలనాధికారికి లేఖ

దేశాయపల్లి(బోయినపల్లి): దేశాయపల్లిలో దోబీఘాట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టరు కృష్ణభాస్కర్‌కు చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ లేఖ రాశారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల కోసం పర్యటించినప్పుడు రజకులు దోబీఘాట్ లేకపోవడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. రజకుల వృత్తికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు దోబీఘాట్ల నిర్మాణం త్వరితగతిన జరిగేవిధంగా చొరవ తీసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న పీసీసీ అధికార ప్రతినిధి రమేశ్

పర్సంటేజీల కోసమే ఆరాటం

పీసీసీ అధికార ప్రతినిధి రమేశ్

వేములవాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం ప్యాకేజీలు, పర్సంటేజీల కోసమే పని చేస్తుందని పీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేశ్ ఆరోపించారు. సోమవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సరైన విద్యా విధానం లేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వ్యాపారులు భయపడుతున్నారని పేర్కొన్నారు. కులవృత్తుల వారికి చదువుచెప్పకుండా కులవృత్తులు చేసుకుంటూ బతకాలనే విధ్యను అందించకుండా బర్రెలు, గొర్రెలు అందిస్తున్నారని విమర్శించారు. పెద్దనోట్ల రద్దు అంశం పూర్తిగా విఫలమైందన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మూల మీదనే ఇప్పుడు తెరాస పనులు చేస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఎంతో అభివృద్ధి చెందుతామని రాష్ట్రం కోసం పోరాటం చేసినవారు ఎందరో అమరులయ్యారని, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెరాస పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగరం వెంకటస్వామి, ముడికె చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



తిప్పాపూర్ శివారులోని స్టేడియం స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న గోడ

స్టేడియం స్థలంలో అక్రమ నిర్మాణం

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఇప్పటికే పలురకు ప్రభుత్వ స్థలాలు, మురికి కాలువలు, ఇంటి ముందు రోడ్ల ఆక్రమణలకు గురైన సంఘటనలు వెలుగులోకి రాగా తాజాగా స్టేడియం స్థలాన్ని యథేచ్ఛగా ఆక్రమించి గోడ నిర్మాణం చేస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. వేములవాడ శివారులోని అయ్యప్ప ఆలయం ఎదురుగా దాదాపు 5 ఎకరాల్లో స్టేడియం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇటీవల ఈ స్టేడియం పక్కనే చింతల్‌ఠాణా గ్రామ ముంపునిర్వాసితులకు ఇళ్ల ప్లాట్లు కేటాయించారు. దీంతో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. స్టేడియం పక్కనే ఆనుకొని ఇళ్ల ప్లాటు వచ్చిన ఓ నిర్వాసితుడు ఏకంగా స్టేడియం స్థలం పెద్ద ఎత్తున ఆక్రమించి గోడ నిర్మాణం చేయడం చర్చనీయాంశమైంది. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్థల ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని హద్దులు ఏర్పాటు చేయాలని పలువురు క్రీడాభిమానులు కోరుతున్నారు.

అసంపూర్తి పనులు... అవస్థల్లో ప్రయాణికులు

● వేములవాడ బస్టాండ్‌లో నత్తనడకన మరమ్మతులు ● బహిరంగ ప్రదేశంలో ప్రయాణికుల మూత్ర విసర్జన

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే

వేములవాడ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు నరకం చూపిస్తోంది. కనీస సౌకర్యాలు కరవై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేములవాడ ఆర్టీసీ బస్టాండ్ ప్రతి రోజు భక్తులు, ప్రయాణికులతో కిటకిటలాడుతూ ఉంటుంది. అలాంటి వేములవాడ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో చేపట్టిన నవీకరణ అభివృద్ధి పనులు నత్తనడకన సాగడం ప్రయాణికులకు శాపంగా మారింది. దీంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆర్టీసీ అధికారుల అలసత్వం కారణంగా వేములవాడ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం నవీకరణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా తయారయ్యాయి. వేములవాడ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రూ. 50 లక్షల నిధులతో ఆరు నెలల క్రితం పనులు చేపట్టారు. ప్రయాణ ప్రాంగణంలో పనులు మొదలు కాగానే ప్రయాణ ప్రాంగణంలో సౌకర్యాలు మెరుగుపడతాయని ప్రయాణికులు సంబరపడిపోయారు. తీరా పనులు మొదలై నెలలు గడుస్తున్నా ఎక్కడి పనులు అక్కడే అన్న చందాన ఉండటంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. ప్రయాణ ప్రాంగణంలోని ఆవరణలో సీసీ నిర్మాణం, ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులను పూర్తి చేశారు. బస్టాండ్ ప్లాట్ ఫారాలలో గ్రానైట్ వేసే పనులు పూర్తయినప్పటికి అక్కడక్కడ మిగులు పనులు పూర్తి చేయాల్సి ఉంది. మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. బస్టాండ్‌లో పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇంకా ప్లాట్ ఫారాల గద్దెలు, సైన్‌బోర్డులు, పెయింటింగ్, ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలు, తదితర అనేక పనులు చేయాల్సి ఉన్నప్పటికి గుత్తేదారు అలసత్వం వల్ల పనులు చేయడం ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు.



బస్టాండ్‌లో నీరు సరఫరా లేక నిరుపయోగంగా ఉన్న నల్లాలు

దుర్వాసనతో ప్రయాణికుల ఇబ్బందులు


ప్రయాణ ప్రాంగణంలో ముఖ్యంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉండటంతో ప్రయాణికులు ప్లాట్‌ఫారాల అవతలి వైపు మూత్ర విసర్జన చేస్తున్నారు. దీంతో దుర్వాసన ప్రయాణ ప్రాంగణంలోకి రావడంతో ప్రయాణికులు దుర్గంధాన్ని భరించలేక పోతున్నారు. విధిలేని పరిస్థితిలో కొన్ని ప్లాట్‌ఫారాల వద్ద ప్రయాణికులు దుర్వాసన వచ్చిన తప్పనిసరి పరిస్థితిలో అక్కడే నిరీక్షిస్తున్నారు. మూత్రశాలలు అందుబాటులో లేక మహిళల పరిస్థితి దయనీయంగా మారింది. సకాలంలో పనులు చేయడంలో గుత్తేదారు ప్రదర్శిస్తున్న అలసత్వం ప్రయాణికులకు శాపమైంది. ప్రతి రోజు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, తదితర జిల్లాల నుంచి వచ్చే వేలాది మంది భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులతో బస్టాండ్ రద్దీగా ఉంటుంది. ఇలాంటి బస్టాండ్‌లోని మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో లేక ప్రయాణికులు నానా తంటాలు పడుతున్నారు. ప్రాంగణంలో మూత్రశాలలు మరమ్మతులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో పనులు కాక లోపలికి వెళ్లకుండా దర్వాజకు అడ్డుగా తలుపు చెక్కలు పెట్టారు. మరోవైపు తాగునీటి వసతి నల్లాలు గత రెండు మూడు నెలలుగా పని చేయడం లేదు. పైన మరమ్మతులు చేస్తున్నారని నల్లాలకు నీటి సరఫరా నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు నత్తనడకన సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదనుగా బస్టాండ్ ఆవరణలో ఉన్న సులభ్ కాంప్లెక్స్‌లో అదనంగా వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రయాణ ప్రాంగణంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



వేములవాడ బస్టాండ్‌లో అసంపూర్తిగా ఉన్న మూత్రశాలలు, మరుగుదొడ్లు

పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం

- ఎం.శ్రీనాథ్, డిపో మేనేజరు, వేములవాడ



పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మూత్రశాలలు, మరుగుదొడ్ల పూర్తయ్యాయి. వాటి ముందు ఇసుక తొలగించి తలుపులు బిగించి పనులు జరుగుతున్నాయి. వారం రోజుల్లో పనులు పూర్తవుతాయని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు చెప్పారు. ప్రయాణ ప్రాంగణంలో ఇంకా అనేక పనులు చేయాల్సి ఉంది. పూర్తిస్థాయిలో పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఛైర్మన్ సమీక్ష సమావేశంలో అసంపూర్తి పనుల విషయమై వివరించాం.

మార్క్‌ఫెడ్ ఛైర్మన్ లోక బాపురెడ్డి జన్మదిన వేడుకలు

మేడిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ లోక బాపురెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మేడిపల్లిలో తెరాస నాయకులు ఘనంగా నిర్వహించారు. తెరాస కార్యాలయంలో కేక్ కోసి మిఠాయిలు పంచారు. మేడిపల్లిలో పెద్దఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కథలాపూర్‌లో జరిగిన జన్మదిన వేడుకల్లోనూ పాల్గొని ఆయనకు మొక్క అందజేశారు. మండలంలోని కొండాపూర్‌లోనూ బాపురెడ్డి అభిమానులు కేక్ కోశారు. కార్యక్రమంలో తెరాస నాయకులు సుదవేని గంగాధర్‌గౌడ్, నెల్లుట్ల ప్రభాకర్, ముక్కెర గంగాధర్, అంకం విజయసాగర్, ఏనుగు రాంరెడ్డి, దాసు, చెట్టె గంగారాం, రెబ్బాసు మల్లయ్య, గాజీపాషా, దర్శనాల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్యాల(చందుర్తి): తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ లోకబాపురెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం చందుర్తి మండలం మల్యాలలో ఘనంగా నిర్వహించారు. రుద్రంగి ఎంపీటీసీ ఛైర్మన్ దప్పుల అశోక్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట చార్వాక వృద్ధుల సంఘం నాయకులు పుచ్చిడి రాజిరెడ్డి, చీటి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.



బాపురెడ్డికి మొక్క అందజేస్తున్న నాయకులు



లోకబాపురెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అశోక్



కోనరావుపేట్‌లో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్

వికలాంగులకు దుప్పట్ల పంపిణీ

కొలనూర్ (కోనరావుపేట), న్యూస్‌టుడే: కోనరావుపేట మండలం కొలనూర్‌లో జలగం తిరుపతిరావు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 45 మంది వికలాంగులకు దుప్పట్లు సమకూర్చారు. జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ సోమవారం వాటిని వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ వికలాంగులకు సేవాభావంతో తిరుపతిరావు దుప్పట్లు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టి, పెరిగిన ఊరిపై మమకారం చాటుకోవాలన్నారు. సంపాదించిన దాంట్లో కొంత సేవా కార్యక్రమాలకు వెచ్చించటం అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు శంకరయ్య, డీపీఆర్వో దశరథం, ఎంపీపీ లక్ష్మి, సర్పంచి అబ్దుల్‌రషీద్, మర్రిపేట సర్పంచి తిరుపతిగౌడ్, అగ్రహారం దేవస్థానం డైరెక్టర్ సతీష్‌గౌడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ

ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలి

బోయినపల్లి, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ అధికారి శ్యాంప్రసాద్‌లాల్‌ను తెరాస రాష్ట్ర నాయకుడు జోగినిపెల్లి రవీందర్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు కొనుకటి లచ్చిరెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మధ్యమానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు, పరిహారం చెల్లింపులు ఇతర సమస్యలను డీఆర్వోకు వివరించినట్లు చెప్పారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని డీఆర్వో హామీ ఇచ్చారని జడ్పీటీసీ సభ్యుడు చెప్పారు.

సరఫరా నిరంతరం... ఆదాతోనే ప్రయోజనం

ఆటో స్టార్టర్లను తొలగించకుంటే ముప్పే

మేడిపల్లి, న్యూస్‌టుడే

ప్రభుత్వం జనవరి 1 నుంచి రైతులకు నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తోంది. గతంలో జులై 18 నుంచి నవంబరు మూడో వారం వరకు నిరంతర త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేయగా ఇబ్బందులేం ఎదురు కాలేదు. కాగా ప్రస్తుతం రబీ సీజన్ కావడం, వరి సాగుకు రైతులు మొగ్గు చూపడం, భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో విద్యుత్తు ఎక్కువగా వినియోగించే అవకాశాలున్నాయి. ఈ ప్రక్రియ సజావుగా సాగాలంటే రైతులు కూడా సహకరించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. విద్యుత్తును ఆదా చేయడంతో పాటు పలు సూచనలు పాటించాలంటున్నారు.

ఇలా చేస్తే ప్రయోజనం

✤ జగిత్యాల జిల్లాలో కథలాపూర్, మేడిపల్లి మండలాలు ఆయకట్టేతర ప్రాంతాలు కావడంతో భూగర్భ జలాలు అడుగంటాయి. ఈ నేపథ్యంలో త్రీఫేజు విద్యుత్తు సరఫరాతో అధిక విద్యుత్తు వినియోగించాల్సి రావడంతో భూగర్భ జలాలకు మరింత ప్రమాదం ఏర్పడే అవకాశముంది.

✤ అధికారులు ఇప్పటికే ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని సూచించినా ఎక్కువ సంఖ్యలో రైతులు స్టార్టర్లను తొలగించలేదు.

✤ ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించకపోవడంతో అన్ని మోటార్లు ఒకేసారి ఆన్ కావడంతో విద్యుత్తు భారం పడుతుంది. ఈ ఇబ్బంది నివారణకు భూగర్భ జలాల లభ్యతను బట్టి రైతులు మోటార్లను వినియోగించుకోవాలి.

✤ గతం నుంచీ విద్యుత్తు సరఫరాలో పలు అవాంతరాలు ఎదురవుతున్నాయి. విద్యుత్తు సరఫరాలో అవాంతరాలు ఎదురైనప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండటం లేదు. దీంతో రైతులే ప్రయోగాలు చేస్తూ విద్యుత్తు వైర్లను సరి చేస్తున్నారు. అలా కాకుండా విద్యుత్తు సిబ్బందితోనే మరమ్మతులు చేయిస్తే ఎలాంటి ఇబ్బందులూ ఉండవు.

✤ తాము డీడీలు చెల్లించినా ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో విద్యుత్తు అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు స్తంభాలను సరఫరా చేయాలి.

✤ అనధికారికంగా మోటార్లను వినియోగిస్తున్న రైతులు కూడా తమ సర్వీసులను క్రమబద్ధీకరించుకోవాలి. దీంతో ఎంతమంది రైతులు మోటార్లను వినియోగిస్తున్నారు? ఎంతమేర విద్యుత్తు సరఫరా చేయాలన్న విషయమై అధికారుల్లో స్పష్టత ఉంటుంది.

✤ అవసరం లేకున్నా మోటార్లు నడిస్తే కాలిపోయే ప్రమాదముంది. ఈ ఇబ్బందిని నివారించాలంటే భూగర్భ జలాలు అందుబాటులో ఉండి, అవసరమున్న మేరకే విద్యుత్తును వినియోగిస్తే ఇబ్బందులు ఎదురు కావు.

రబీకి సాగునీటి గండం

ఖరీఫ్‌లోనే భూగర్భ జలాల పరిస్థితి అంతంత మాత్రం కాగా రబీలో సాగునీటి లభ్యత కష్టంగానే ఉంది. మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో ఎస్సారెస్పీ కాలువ పరిధిలో తక్కువ గ్రామాలు ఉండగా మెజారిటీ గ్రామాలు ఆయకట్టేతర ప్రాంతం పరిధిలోకి వస్తాయి. ప్రస్తుతం కథలాపూర్ మండలం అంబారిపేటలో 10.20 మీటర్ల దిగువకు భూగర్భ జలాలు పడిపోగా కలికోట 13.15, పెగ్గెర్ల 10.21, పోసానిపేట 10.35, తాండ్ర్యాల 14.12 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. మేడిపల్లి మండలం మన్నెగూడెంలో 12.15 మీటర్ల లోతున భూగర్భ జలాలుండగా పలు గ్రామాల్లో ప్రభుత్వం బోర్లను నిషేధించింది. కథలాపూర్ మండలం భూషన్‌రావుపేట, ఊట్‌పల్లి, పెగ్గెర్ల, బొమ్మెన, దూలూరు, దుంపేట, గంభీర్‌పూర్, ఇప్పపల్లి, కథలాపూర్, పోసానిపేట, తాండ్ర్యాల గ్రామాల్లో బోర్లను నిషేధించగా మేడిపల్లి మండలం గోవిందారం, లింగంపేట, మన్నెగూడెం, పసునూరు, దమ్మన్నపేట, కాచారం, కల్వకోట, రాగోజిపేట, రంగాపూర్, వెంకట్రావుపేట గ్రామాల్లో నిషేధించారు. ఆయా గ్రామాల్లో భూగర్భ జలాల పరిస్థితి ఇలా ఉండగా నిరంతర విద్యుత్తు వినియోగించి సాగునీటి ఆదా చేయకపోతే మరింత ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయని పలువురు పేర్కొంటున్నారు.



మేడిపల్లిలో సాగు చేస్తున్న వరి పొలం

రైతుల సహకారంతోనే సత్ఫలితాలు

– శ్రీహరి, ట్రాన్స్‌కో ఏఈ



రైతుల సహకారంతోనే నిరంతర విద్యుత్తు సరఫరా విజయవంతమవుతుంది. ప్రభుత్వం ఆటోమేటిక్ స్టార్టర్లను వినియోగించవద్దని సూచిస్తోంది. అయినా కొందరు స్టార్టర్లను తొలగించడం లేదు. భూగర్భ జలాలు తీవ్రంగా తగ్గిపోయినా ఇబ్బడిముబ్బడిగా బోర్లను తవ్వి మోటార్లను బిగిస్తే ఇబ్బందులు ఎదురవుతాయి. విద్యుత్తుతో పాటు సాగునీటిని ఆదా చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.



ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో కుంకుమ పూజలు

సుద్దాల (కోనరావుపేట), న్యూస్‌టుడే: కోనరావుపేట మండలం సుద్దాలలో శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మహిళలు సోమవారం కుంకుమ పూజలు చేశారు. ఉత్సవమూర్తులకు ప్రీతిపాత్రమైన కుంకుమ, గాజులు, పూలతో పూజలు చేశారు. అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య స్వామికి మంత్రోచ్ఛరణలతో పూజలు చేయగా మహిళలు కుంకుమ, పూలు సమర్పించారు. అనంతరం మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్తు పనులను పరిశీలిస్తున్న సెస్ డైరెక్టర్ రమేశ్

రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం

కట్టలింగంపేట(చందుర్తి): గ్రామీణ ప్రాంతంలోని రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని చందుర్తి సెస్ డైరెక్టర్ అల్లాడి రమేశ్ తెలిపారు. చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలోని జోన్నకుంట ప్రాంతంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభాలను తొలగించి నూతన స్తంభాల ఏర్పాటుకు భూమి పూజ పనులను సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంగి మండలంలోని గ్రామాల్లో వ్యవసాయ రంగంతో పాటు గృహావసరాలకు విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గండ్ర లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపీపీ రాజేశ్వరావు, నాయకులు ఏనుగుల శ్రీనివాస్, భక్తర్, కుంటయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే: వేములవాడ మండలంలోని తిప్పాపూర్ చౌరస్తా వద్ద సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్ కేక్ కోసి మిఠాయిలు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని శాత్రాజుపల్లిలోని చర్చిలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధు, ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, యాదవ సంఘం జిల్లా నాయకుడు వాసం మల్లేశ్ యాదవ్, ఆటో యూనియన్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ గుడిసె సదానందం, పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: చందుర్తి మండలంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చందుర్తి పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా యువత కేకు కోసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని చార్వాక వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు జరుపుకున్నారు. అలాగే చందుర్తి మండలంలోని మల్యాల వేంకటేశ్వరస్వామి ఆలయం, బండపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, రుద్రంగి లక్ష్మీనరసింహ ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి.

మేడిపల్లి, న్యూస్‌టుడే: మేడిపల్లి మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి వరకూ సాగిన ఉత్సవాలు సోమవారం కొనసాగాయి. మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరంలో శుభం కలగాలని ఆకాంక్షించారు.

బోయినపల్లి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. యువత, చిన్నారులు, పెద్దలు కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బోయినపల్లి: నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే బొడిగె శోభ, తెరాస రాష్ట్ర నాయకుడు గాలన్న సోమవారం పాల్గొన్నారు. తెరాస మండల అధ్యక్షుడు ఏనుగుల కనకయ్య, సర్పంచి, నాయకులు ఎమ్మెల్యే శోభకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తడగొండలోని చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సర్పంచి కట్ట కనకమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కట్ట భాగ్య, ఉప సర్పంచి శ్రీధర్, ఇతర నాయకులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు.

కోనరావుపేట,: కోనరావుపేటతోపాటు, సుద్దాల, నిమ్మపల్లి, ధర్మారం, మామిడిపల్లి, బావుసాయిపేట, వట్టిమల్ల, మరిమడ్ల నిజామాబాద్ తదితర గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో మహిళలు, యువతులు ఇంటి ముంగిళ్లలో రంగవల్లులతో నింపటంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు రాశారు. దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాలలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేకులు కోసి సంబురాలు జరుపుకున్నారు.



శాత్రాజుపల్లిలోని చర్చిలో కేక్ కోసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం



మల్యాలలో వేడుకల్లో పాల్గొన్న వృద్ధులు



మంగళ్లపల్లిలో ఇళ్ల ముందు ముగ్గులు వేస్తున్న యువతులు



కేక్ కోస్తున్న ఎమ్మెల్యే బొడిగె శోభ



ఎస్సైను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

ఎస్సైకి ఘనంగా సన్మానం

సనుగుల(చందుర్తి): చందుర్తి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మల్లేశంగౌడ్‌ను సోమవారం చందుర్తి మండలం సనుగుల గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేశ్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. గ్రామాల్లోని దొంగతనాలు, అసాంఘిక శక్తుల కదలికలు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు జువ్వాడి నాగరాజు, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ ఏగోలపు శ్రీనివాస గౌడ్, నాయకులు ఎగోలపు అంజయ్యగౌడ్, బొల్లిపెల్లి మధు, నేరెళ్ల రాజు, ఎగోలపు ప్రభాకర్‌గౌడ్, ముస్కెపు ముత్తయ్య, పర్శరాములు, నాగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.